




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 33 | ఆదివారం 23 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 33 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 23 SUNDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00




## మిర్చి రైతులను ఆదుకుంటాం...

**అమరావతి:** ధర పతనమై ఇబ్బందులు పడుతున్న మిరప రైతులను గట్టెక్కించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనికి ఎగుమతి దారులు, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు సహకరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో మిరప రైతులను ఆదుకోవాలన్నదే తన తాపత్రయం అని అన్నారు. మిర్చి ధరలు తగ్గి రైతులు ఇబ్బందులు పడతున్నారన్న అంశం తన దృష్టికి వచ్చిన వెంటనే గతేడాది డిసెంబర్ 26, ఈ ఏడాది ఫిబ్రవరి 5, 11వ తేదీల్లో కేంద్రానికి లేఖ రాశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. సచివాలయంలో మిర్చి రైతులు, వ్యాపారులు, అధికారులు, ఎగుమతిదారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రైతులు, వ్యాపారులు, ఎగుమతి దారుల నుంచి వారి సమస్యలు, అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

**పెట్టుబడి అధికమవుతోంది:** మిరప సాగుకు ఏటికేడు పెట్టుబడి పెరుగుతోందని, పెరిగిన పెట్టుబడి స్థాయిలో తమకు ఆదాయం రావడం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా మిర్చికి నల్లతామర తెగులుతో పంట నాణ్యత తగ్గడంతో పాటు దిగుబడి తగ్గిపోతోందని రైతులు తెలిపారు. ఎకరాకు రూ.3 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకూ ఖర్చు అవుతోందని వివరించారు. కూలీ ఖర్చులు ఎప్పుడూ లేని విధంగా ఈ సారి మరింత పెరిగాయన్నారు. అయినా కూలీలు దొరకడం లేదని అన్నారు. ఎన్నో వ్యయప్రసాయాలతో యార్డుకు పంటను తెస్తే ఉదయం పూట నిర్ణయించిన ధర మళ్లీ మచ్చుకుకు వచ్చిన తర్వాత ఉండటం లేదన్నారు. క్వింటాకు రూ.500 చొప్పున వ్యాపారులు తగ్గిస్తున్నారని తెలిపారు. దీనిపై ప్రశ్నిస్తే క్వాలిటీ సరిగా లేనందువల్లే తగ్గిస్తున్నామని వ్యాపారులు సమాధానం చెప్తున్నారని, ఉదయం ఉన్న క్వాలిటీ మధ్యాహ్నానికే ఎలా తగ్గుతుందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. యార్డుకు టిక్కీలు తేవాలంటే బాడిగకు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోందని, యూనియన్‌లో లేని లారీలను బాడిగకు తీసుకొస్తే వారిని మిగతా లారీ యజమానులు బెదిరించి, కేసులు పెడుతున్నారని వివరించారు. నాటి తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చినట్లు క్వింటాకు ఇంత అని బోనస్ ప్రకటిస్తే రైతులకు మేలు చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.

**కృష్ణపట్నం పోర్టు కంటెయినర్ నుంచి మిర్చి ఎగుమతులను అనుమతించాలి:** ఏపీ నుంచి మిరప ఎగుమతులు ఎక్కువగా చైనా, కొలంబో, బంగ్లాదేశ్, ఇండోనేషియాకు సాగుతాయని ఎగుమతి దారులు వివరించారు. అయితే ఈ యేడాది ఆయా దేశాలకు ఎగుమతులు తగ్గడం వల్ల రాష్ట్రంలో మిర్చికి కొంత ధర తగ్గిందని అన్నారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్‌లో వచ్చిన వరదల కారణంగా, పురుగుమందులు ఎక్కువగా వినియోగించడం వల్ల, క్వాలిటీ కొంత దెబ్బతినడం వల్ల డిమాండ్ తగ్గుతుందని వివరించారు. కోల్డ్ స్టోరేజీల్లో కూడా గత పంటకు సంబంధించిన నిల్వలు అధికంగా ఉండటం వల్ల కొత్తగా వచ్చిన పంట నిల్వ చేసుకునేందుకు వీలు లేకుండా పోయిందని, తద్వారా రైతులు నేరుగా యార్డుకు తీసుకొచ్చి విక్రయిస్తున్నారని వ్యాపారులు తెలిపారు. రైతులకు ఆర్థిక అవసరాలు వెంటాడుతున్న కారణంగానే వెంటనే పంటను విక్రయిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పండే 60 శాతం మిర్చి విదేశాలకు ఎగుమతి అవుతుందని, వివిధ దేశాలకు సరఫరా చేసే 410 మంది ప్రధాన ఎగుమతి దారుల్లో ప్రస్తుతం 250 మంది మాత్రమే యాక్టివ్‌గా ఉన్నారని వివరించారు. కృష్ణపట్నం కంటెయినర్ టెర్మినల్ ద్వారా మిర్చి కంటెయినర్‌లను అనుమతించడం లేదని, ఈ కారణంగా మద్రాసు పోర్టుకు వెళ్లడం ద్వారా రవాణా అధికమయ్యాయని వివరించారు. అదే విధంగా గుంటూరులోని స్పైస్ పార్కులో కనీస సదుపాయాలు లేవని వ్యాపారులు వివరించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....మిర్చి రైతుల నుంచి కిరాయి ఎక్కువ వసూలు చేసే లారీ యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రవాణాను కొందరు తమ గుప్పెట్లో పెట్టుకుని రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించవద్దని అధికారులకు సూచించారు. మిర్చి యార్డులో ఎలక్ట్రానిక్ కాటాలు ఏర్పాటు చేసి మిర్చి టిక్కీలు కాటాలు వేసిన వెంటనే రైతుల ఫోన్లకు మెసేజ్‌లు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోల్డ్ స్టోరేజీలో టిక్కీలు నిల్వ చేసుకున్న రైతులకు బాండ్ల ఆధారంగా రుణాలు ఇచ్చేలా త్వరలో బ్యాంకర్లతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. గుంటూరులోని స్పైస్ పార్క్‌లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు మిర్చిని కల్లాల్లో ఆరబెట్టేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా అధికారులు తగిన సూచనలు చేయాలన్నారు. శాస్త్రవేత్తలు, అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో సమావేశమై రసాయనాల తగ్గుదల, పెట్టుబడి ఖర్చులు తగ్గించే అంశంపైనా సలహాలు ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వం నిలిపివేసిన భూసార పరీక్షలు మళ్లీ ప్రవేశపెడతామని, తద్వారా నేల స్వభావాన్ని బట్టి రైతులు ఏఏ పంటలు సాగుచేసుకోవచ్చునో తెలుసుకోవచ్చు అన్నారు. క్వింటా మిర్చిధర రూ.11,781 కంటే తక్కువగా ఉంటే మార్కెట్ ఇంట్రవెన్షన్ స్కీమ్ కింద కేంద్రం కొనుగోలు చేసేందుకు ముందుకు రావాలని ప్రతిపాదనలు ఉంచినట్లు సీఎం తెలిపారు. దీనికి కేంద్రం అంగీకారం తెలిపింది అన్నారు. దీనిలో 50 శాతం కేంద్రం భరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం భరించాల్సి ఉందన్నారు. అయితే ఈ విధానం అమలు చేస్తే పక్క రాష్ట్రాల్లోని రైతులు, వ్యాపారులు ఏపీకి పంటను తెచ్చి అమ్ముకునే ప్రమాదం ఉందని, తద్వారా ఏపీ రైతులకు న్యాయం జరగదని రైతులు అభిప్రాయపడ్డారు. దీనిపై కేంద్రంతో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. 2017లో కూడా ధర పతనమైనప్పుడు వెంటనే తమ ప్రభుత్వం స్పందించి క్వింటాకు రూ.1500 చొప్పున అందించామని, అందుకు రూ.135 కోట్లు ఖర్చు చేశామని సీఎం గుర్తు చేశారు. ఇప్పుడు కూడా రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కష్టాల నుంచి గట్టెక్కించేందుకు చర్యలు ప్రారంభించామని తెలిపారు.

**ఈ-క్రాప్ ఆధారంగా రైతులకు సాయం:** ఈ-క్రాప్‌లో నమోదైన రైతుల వివరాలు, యార్డులో పంటను అమ్ముకుని రికార్డులో నమోదై ఉన్న వివరాలా ఆధారంగా రైతులకు సాయం చేసే అంశాన్ని పరిశీలిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రైతుల కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయి రైతులకు చెందాలే తప్ప మధ్య వర్తులకు, ఇతర వర్గాలకు కాదని స్పష్టం చేశారు. దీని కోసం గత అనుభవాలు కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఎక్కువగా మామిడి, మిర్చి సాగు ఉన్నందును బోర్డు ఏర్పాటుపైనా త్వరలో చర్చిస్తామని సిఎం అన్నారు. తక్షణమే కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం, అధికారులతో మాట్లాడి మిర్చి కంటెయినర్‌ల రవాణాకు చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

## జలవనరుల సంరక్షణ పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది:జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 22 : భూగర్భ జలాల పెరుగుదలకు అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భూగర్భ జలాల పెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. వర్షపునీటిని ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలపై ఆయన ఆరా తీశారు. 261 ఇంకుడు గుంతలు నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా ఇచ్చిందని, అందులో 112 పూర్తకాగ, 129 నిర్మాణంలో ఉన్నాయన్నారు. మిగిలిన 18 ఇంకుడు గుంతల నిర్మాణాలకు భూసేకరణ చేపడుతున్నామని కలెక్టర్ కు ఎస్ ఈ పంచాయతీరాజ్ వివరించారు. నిర్దేశిత లక్ష్యాలను యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఎస్. ఈ ని ఆయన ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో 190 మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం లక్ష్యాలను ఇచ్చిందన్నారు. అందులో లక్ష్యాలను పూర్తి చేయడమైనదని గ్రామీణ నీటి సరఫరా అధికారులు జిల్లా కలెక్టర్ వివరించారు, అదేవిధంగా మంచినీటి సరఫరా లో ఇచ్చిన లక్ష్యాలను కూడా పూర్తి చేసామని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. పెండింగ్ పనులు ఉంటే వాటిని ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 73 అంగన్వాడీ కేంద్రా లలో విద్యుత్ కనెక్షన్లను ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశి చిందన్నారు. అందులో 46 కనెక్షన్లకు సర్వీస్ వైర్ ఏర్పాటు చేయగా, మిగిలిన 27 కనెక్షన్లను ఈనెలాఖరికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేసి నివేదిక అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ జి రతన్ బాబు, ఆర్.డబ్ల్యూ.ఎస్ డీ.ఈ మాధవి, ఏపీ సీపీడీసీఎల్ డి. ఈ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు: మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ రేషన్ కార్డులు ఆధునిక టెక్నాలజీతో క్యూ ఆర్ కోడ్ లను కలిగి ఉంటాయని తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ ఇవాళ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగం సమీపంలోని రైసుమిల్లును, జెండాదిబ్బ వద్దనున్న బహుళ ప్రయోజన సౌకర్య గోదాము (స్టాక్ పాయింట్)ను మంత్రి తనిఖీ చేశారు. రైసుమిల్లును తనిఖీ చేసి ధాన్యం సేకరణకు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెండా దిబ్బ వద్ద స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసి స్టాకు వివరాలు, సరఫరా మొదలైన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మహిళలనుద్దేశించి మాట్లాడారు. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమన్నారు. మహిళలందరూ కూడా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డుల ను అందిస్తామని చెప్పారు. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. అన్ని గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఈ ప్రక్రియ మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దీపం-2 పథకం హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చారని, ఇందులో భాగంగా ఈ జిల్లాలో 4 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 93.42 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, ఈ ఏడాది 1.50 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమాచారం మహిళలందరూ తెలుసుకోవాలని, భాగస్వామ్యం కావాలని సూచించారు. మే నెల నుంచి అన్ని సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కోసం మంచి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని చెప్పారు.

## తమిళనాడులో జాతీయ విద్యా విధానం అమలు చేసే ప్రసక్తే లేదు: సీఎం స్టాలిన్



న్యూఢిల్లీ : కేంద్రం ప్రతిపాదిస్తున్న జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)ని తమిళ నాడు తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమిళనాడు సీఎం స్టాలిన్ మాటలే అందుకు నిదర్శనం. కేంద్రం రూ.2 వేల కోట్లు ఇస్తామంటోంది... రూ.10 వేల కోట్లు ఇచ్చినా రాష్ట్రంలో ఎన్ఈపీని అమలు చేసేది లేదని స్టాలిన్ తెగేసి చెప్పారు. ఎన్ ఈపీ ద్వారా హిందీ భాషను బలవంతంగా రుద్దే ప్రయత్నం కనిపిస్తోందని అన్నారు. తాము ఏ భాషకు వ్యతిరేకం కాదని... కానీ విద్యార్థుల భవితవ్యం, సామాజిక న్యాయ వ్యవస్థపై ప్రభావం చూపేలా ఎన్ఈపీ ఉన్నందువల్లే తాము జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని స్టాలిన్ వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇప్పుడు అందే ఆర్థికసాయం ఎన్ఈపీతో సాధ్యం కాదని అన్నారు. ఆర్ట్స్, సైన్స్ కాలేజీల్లో చేరాలన్నా నీట్ తరహాలో పరీక్షలు రాయాల్సి ఉంటుందని విమర్శించారు. ఎన్ఈపీ వస్తే విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో ఉచిత కళ్లజోళ్ల పంపిణీ



రాయల్ జర్నలిజం(పర్చూరు) పిబ్రవరి 22 : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో వృద్ధులకు ఉచిత కళ్లజోళ్ళ, మందులను పంపిణీ చేశారు. ఇటీవల పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నోవా అగ్రి గ్రూప్స్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. క్యాంపులో 150 మందికి శస్త్ర చికిత్సలు చేశారు. నెలరోజుల తర్వాత వారికి క్యాంపు కార్యాలయంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత కళ్లజోళ్ళు, మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతన్, ఏలూరి క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.





రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఇంటింటి నుండి చెత్త సేకరణ - ప్రత్యేక డ్రైవ్ ఫిబ్రవరి 22-23 తేదీల్లో

## జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి శాంతమణి



రాజానగరం (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 22 : జిల్లా వ్యాప్తంగా 300 గ్రామ పంచాయతీల్లో ఫిబ్రవరి 22 , 23 తేదీల్లో ఇంటింటి నుండి చెత్త సేకరణ- ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి. శాంత మణి తెలియ జేశారు. శనివారం ఉదయం రాజానగరం లో చెత్త సేకరణ ప్రత్యేక డ్రైవ్ లో డివిజనల్ పంచాయతీ అధికారి ఎం.నాగలత తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి శాంత మణి మాట్లాడుతూ, రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ ఆదేశాలు జిల్లాలోని ప్రతి ఒక్క ఇంటిని రెండు రోజులు అందరు పం చాయతీ శాఖ అధికారులు ముఖ్యంగా అందరు జిల్లా పంచాయతీ అధికారులు, జిల్లా సమన్వయ అధికారులు, రిసోర్స్ పర్సన్స్, ఎఫ్ టీ సి లు , డివిజనల్ పంచాయితి అధికారులు, ఈఓ (పి ఆర్ %డ%ఆర్ డి ) లు అందరూ క్షేత్ర స్థాయిలోనే ఉంచడం జరిగిందన్నారు. నూరు శాతం ఇంటింటి నుండి చెత్త సేకరణ జరిగేలా అవసరమైన అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియ జేశారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కనీసం ఒక్క సారైనా ప్రతి గృహం నుండి చెత్త సేకరణ ఖచ్చితంగా చేయాలని శాంతామణి స్పష్టం చేశామన్నారు. ఇందులో భాగంగా గ్రామాలలో ఉన్న అన్ని చెత్త కుప్పలు మరియు రోడ్ మార్జిన్/ రోడ్ ప్రక్కలలో లో ఉన్న పశువుల పేడ దిబ్బలు తొలగించి, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించి సేకరణ వివరాలను %ా= శీఅవ ాజూజూ% నందు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఆ వివరాలు ఆధారంగా ఎంత మంది హరిత రాయబారులు పని చేశారు. ఎన్ని గృహాల నుండి చెత్త సేకరణ చేశారు అనే వివరాలు నివేదిక రూపంలో సేకరించను న్నట్లు తెలిపారు.నిజానికి ఎంత చిన్న గ్రామ మైనా ఇంటింటి నుండి చెత్త సేకరణ, చెత్త నుండి సంపద తయారీ , అక్కడ సంపద సృష్టి చేయడం వంటి వివరాలు ప్రతి వ్యక్తికి తెలిసేలా ఈ డ్రైవ్ నిర్వహించేందుకు అన్నీ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామాలుగా తీర్చి దిద్దే కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోడివిజనల్ పంచా యతీ అధికారి ఎం . నాగలత , ఇతర పంచాయతీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికతో ముందుకు: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## ఆలపాటి రాజా విజయాన్ని కాంక్షిస్తూ...ఎమ్మెల్యే రాము ప్రచారం



గుడివాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 22 : రాష్ట్ర భవిష్యత్తు గురించి పట్టభద్రులందరూ ఆలోచిం చాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సత్యనారాయణపురంలోని సిద్ధార్థ కళాశాల మరియు వార్డులోని పట్టభద్రుల ఇళ్లకు వెళుతూ ఎమ్మెల్యే రాము శనివారం ప్రచారం నిర్వహించారు. సిద్ధార్థ పాఠశాల ప్రిన్సిపల్ చోడవరపు విజయ్ కుమార్, కె.వి. కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ కొమ్ము వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యా యులు, పట్టభద్రుల్ని కలిసి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించారన్నారు. ఓ వైపు సంక్షేమ పథకా లు అమలు చేస్తూనే.. మరో వైపు రాష్ట్రాభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతుగా నిలవాలని పట్టభద్రులకు ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, వార్డు అధ్యక్షులు కృష్ణారావు, పలువురు టిడిపి నాయకులు రాము వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

# వసుంధర తేజం గోవిందనామం

## (శ్రీవారిభక్తులతో గణపతిపీఠం లో73వ జపయజ్ఞ పారాయణ)



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 22 : వసుంధర తేజమైన ధరణిని రక్షించి పోషించే మూర్తిగా సమస్త దేవతా స్వరూప గోమాతలను కాచి పాలించిన వసుంధరునిని గోవిందా గోవింద అని మనసారా పిలిచే నామం అత్యంత మహిమాన్వితమని గణపతి పీఠం పేర్కొంది. గోవింద నామాలు పఠిస్తే వేద పురాణ ఉపనిషత్తుల విజ్ఞాన సర్వస్వం అవగతమవుతుం దన్నా రు. సుప్రభాత వేళలో గోవింద నామాలు వింటే ప్రగతికిసిద్ధి కలుగుతుందన్నారు. శనివారం ఉదయం కాకినాడ సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధిలోని భోగి గణపతి పీఠంలో శ్రీవారి పాదాల వద్ద 73వ జపయజ్ఞ పారాయణ జరిగింది. శ్రీవారి తిరునామాన్ని ప్రతిష్టచేసిసహస్ర నామాలతో పూజించా రు.మహిళ లకు రవిక గాజులు పసుపు కుంకుమ కరతోరణ తాంబూలాలు ప్రధానం చేసారు. కళ్యాణ శ్రీకరం జరిగిన పెండ్లి కుమార్తెను చిరంజీవి సౌభాగ్య వతిగా పేరంటాళ్ళు ఆశీర్వదించారు. పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు మాట్లా డుతూ శ్రీవారి పాదాల వద్ద 7వా రాల దీపారాధన చేసుకున్న 9మంది కన్యలకు వివాహ మూహుర్తాలు శ్రీకరం అయ్యాయని తెలిపారు. మరో 35వారాలు పూర్తయిన తరువాత అక్టోబర్ ఆఖరివారంలో శ్రీవారి భక్తులతో తిరుమల బస్సు యాత్ర జరుగుతుందన్నారు. శ జపయజ్ఞ పారాయణ లో బియ్యపు పిండి బెల్లం అరటిపండు గుజ్జు మిశ్రమంతో తయారు చేసుకున్న 7ప్రమిదల్లో 7వారాల పాటు ఆవు నెయ్యితో దీపారాధన చేసిన దంపతులతో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వార్ల దివ్య కల్యాణాన్ని పీఠం నిర్వహిస్తుందన్నారు.

# మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు యోగా సాధనచేయాలి:డా అడ్డాల



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 22 : స్థానిక బీ స్ట్రాంగ్ ఫిట్నెస్ సెంటర్ లో ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో"ప్రపంచ యోగా దినోత్సవం సంధర్భంగాయోగ శిక్షకులు రాము మాస్టారు చే కాకినాడ ఐడిఎ సభ్యులు, విద్యార్థుల కు యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భం గా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లా డుతూ" యోగా యొక్క ఆరోగ్య ప్రయోజనాలు వేల సంవత్సరాలుగా మానవాళికి అందుతున్నా యని, యోగా అభ్యాసంలో శారీరక భంగిమలు, లోతైన శ్వాస మరియు ఏకాగ్రత ఉంటాయని, ఇవి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక మరియు భావోద్వేగ ప్రయోజనాలను అందిస్తాయని తెలిపారు.యోగాను సరిగ్గా అభ్యసి ంచినప్పుడు, అది మన శరీర వ్యవస్థ కి సమతు ల్యత మరియు ఆరోగ్యం మెరుగుపరచడంలో సహాయపడు తుందని కండరాల బలం ,రక్త ప్రసరణ, రోగని రోధక శక్తిని పెంచుతుంద ని,రక్తపోటు నియం త్రణ, ఏకాగ్రత మరియు మంచి నిద్రను అందించడం వంటి ఆరోగ్య జీవితాన్ని అందిస్తుందని అన్నారు. ప్రతిరోజూ 15 నుండి 30 నిమిషాల యోగా సాధన చేయడం వల్ల ఒక వ్యక్తి దైనందిన జీవితంలో గణనీయమైన మెర ుగుదల వస్తాయని శరీరం వంగి, కదులుతూ, కేంద్రీకృత పద్ధతిలో శ్వాసిస్తున్నప్పుడు, ఎక్కువ ఆక్సిజన్ ఉన్న రక్తం, శరీరం అంతటా ప్రవహించి గుండెకు తిరిగి వస్తుందని , ముఖ్యంగా చేతులు మరియు కాళ్ళు వంటి అంత్య భాగాలలో ప్రసరణ పెరిగి మనిషి ఆరోగ్యకరమైన జీవనం కొనసా గిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి, డా నాగేంద్ర, డా సిరాజ్ ,డా పద్మావతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తల్లిదండ్రుల కీర్తిని నిలపాలి



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 22 : తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి రూపాయి రూపాయి సంపాదించి పిల్లలను చదివిస్తున్నందున విద్యార్థులు బాగా కష్టపడి చదువుతూ వారి కీర్తిని నిలపాలని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక స్వామి జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ చదువు, కెరీర్, ఉద్యోగం గురించి మాత్రమే ఆలోచించి దానికి అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ఈ దశలో ఎంత కష్టపడి చదివితే భవిష్యత్తు అంత బంగారంలా ఉంటుందని అన్నారు. కళాశాల కరెస్పాండెంట్ స్వామి మాట్లాడుతూ పరీక్షల పట్ల అనవసర భయాలు, ఒత్తిడి ఉండరాదు అని అన్నారు. ప్రశ్నపత్రంలో ముందుగా తెలిసిన ప్రశ్నలకు జవాబులు రాసి అనంతరం ఇతర ప్రశ్నల పట్ల ఆలోచించి వ్రాయాలని అన్నారు. ప్రిన్సిపల్ రోజి లిల్లీ మాట్లాడుతూ పరీక్షల సమయంలో బాగా చదవడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు . అధ్యాపకులు కూడా విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడారు.

## స్థానిక టీమ్ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రముఖ గుండె వ్యాధుల వైద్య నిపుణులు డా ఆదినారాయణ చే...

# గుండె కవాట వ్యాధుల పట్ల అవగాహన సదస్సు



కాకినాడ (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 22 : కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" గుండె కవాట వ్యాధి అవగాహన దినోత్సవం ఫిబ్రవరి 22న జరుపుకుంటామని,గుండె వ్యాధి భారాన్ని తగ్గించడానికి హార్ట్ వాల్వ్ వ్యాధులు- ప్రమాద కారకాలు, లక్షణాలు, గుర్తింపు మరియు చికిత్స - గురించి అవగాహన పెంచడానికి అంకితం చేయబడిన వార్షిక దినోత్సవం అని తెలిపారు. నోటి ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ వహిస్తే మన గుండె ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవచ్చని తెలిపారు.డా ఆదినారాయణ మాట్లాడుతూ" గుండె కవాట వ్యాధులు ఈ క్రింది కారణాల వల్ల సంభవిస్తాయని ..వయసు పెరగడం వలన గుండె కవాటాలలో కాల్షియం పేరుకుపోవడం,కొరోనరీ ఆర్టరీ వ్యాధి, గుండె కణజాలాలను బలహీనపరుస్తుందనిఇన్ఫెక్షన్ కలిగించే బ్యాక్టీరియా పేరుకుపోవడంరేడియేషన్ ఎక్స్పోజర్ వంటివి ప్రధాన కారకాలని అన్నారు.గుండె కవాట వ్యాధులలో సాధారణంగా కనపడే లక్షణాలు..వ్యాయామంతో ఛాతీలో నొప్పిశ్వాస ఆడకపోవడం (డిస్న్పియా)అలసటపని చేస్తున్నప్పుడు తలతిరుగుతున్నట్లు లేదా మూర్ఛపోతున్నట్లు అనిపించడంక్రమరహిత హృదయ స్పందనలు (అరిథ్మియా) లేదా గుండె దడ అసాధారణ రక్తపోటు స్థాయిలుచీలమండలు లేదా కాళ్ల వాపులు వంటి లక్షణాలు కనపడితే వెంటనే కార్డియాలజిస్ట్ కి చూపించుకోవాలని కోరారు

# మాది ప్రజా ప్రభుత్వం.. ప్రజలకు అండగా ఉంటాను

## ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు
## ప్రజా దర్బార్లో అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్



రామచంద్రపురం (రాయల్ జర్నలిజం)ఫిబ్రవరి 22 : ప్రజలే దేవుళ్ళు... సమాజమే దేవాలయం అనే నినాదంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని,ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్( ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమం ) నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.మంత్రి రామచంద్రపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీలను క్షుణంగా పరిశీలించి తక్షణ చర్యలు గైకొంటామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ అర్జీదారులకు హామీ ఇచ్చారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ తొలి ప్రాధాన్యత అని వెల్లడించారు. అర్జీదారుల సమస్యలు కూలంకుషంగా విన్న మంత్రి సుభాష్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఇది ప్రజలచే ఎన్నుకోబడిన మంచి ప్రభుత్వం అని, ప్రజా సంక్షేమం,రాష్ట్ర పురోభివృద్ధి స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్యంతో కూటమి ప్రభుత్వ పాలన ముందుకు సాగుతుందన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలోనే కాకుండా కూటమి ప్రభుత్వ%శీ% రాష్ట్ర రాజధాని అమరావతిలో కూడా ప్రజాదర్బార్ ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

### అనుమతులు లేకుండా..

# మట్టి, గ్రావెల్ త్రవ్వకాలు జరిపితే శిక్షార్హులు: జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి హెచ్చరిక

**రాజమహేంద్రవరం** (రాయల్ జర్నలిజం) ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ నియమావళి, 1966 ప్రకారం గనులు భూగర్భ శాఖ వారి అనుమతి లేకుండా ఏ వ్యక్తి క్వారీ నిర్వహణ చేపట్టరాదన్నారు కలెక్టర్ ప్రశాంతి. అనుమతి రవాణా పత్రము లేకుండా ఖనిజ రవాణా నిర్వహించకూడదన్నారు ఆమె. నియమ ఉల్లంఘన చేసిన వారు శిక్షార్హులన్నారు. అటువంటి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటన లో హెచ్చరించారు.



క్వారీ అనుమతులు పొందుటకు విధివిధానాలు :

క్వారీ లీజు/తాత్కాలిక పర్మిట్ పొందుట కోసం దరఖాస్తును %షఘఘ.ఎఱఅవం.ఖజూ.స్త్ర.శీఙ.ఱఅ% ద్వారా పేరు, చిరునామా, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, సెల్ నంబర్ మొదలైన వివరాలను మరియు దరఖాస్తు చేసిన ప్రాంత వివరాలను, సర్వే నంబర్, గ్రామం, మండలం %డ% విస్తీర్ణం, స్కెచ్ (%జీూ+%), డాక్యుమెంట్లు (%జీూ+%) మొదలైన వాటిని నమోదు చేసి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. తక్షణ లేదా సకాలంలో అవసరాలను తీర్చడానికి, సీనరేజ్ రుసుము, %ణవీఖీ �డ వీజు=ꭙు%, అదనపు పరిగణన మొత్తం, పర్మిట్ జారీ చేయడానికి పరిగణించబడే ప్రాంతానికి పేర్కొన్న ప్రీమియం మొత్తం మరియు నియమాలలో పేర్కొన్న ఇతర వర్తించే పన్నులు మరియు సెస్‌లను ముందుగానే చెల్లించడం ద్వారా క్వారీ కార్యకలాపాలను నిర్వహించడానికి తాత్కాలికపర్మిట్ ద్వారా అనుమతించబడును.

క్వారీ లీజు మంజూరు ప్రక్రియలో బాగంగా సంబంధిత తహశీల్దార్ నుండి నిరభ్యంతర ధృవీకరణ పత్రం పొందవలెను. తదుపరి ఖనిజ లభ్యతను నిర్ధారించడానికి క్షేత్ర తనిఖీ నిర్వహించబడుతుంది. దరఖాస్తుదారు సంబంధిత అధికారుల నుండి మైనింగ్ ప్లాన్ ఆమోదం, పర్యావరణ అనుమతి (%జుజ% ), మరియు కాలుష్య నియంత్రణ మండలి నుండి కార్యకలాపాలకు సమ్మతి వంటి చట్టబద్ధమైన అనుమతులను పొందాలి.

అయినప్పటికీ MO&EFXæK S.O. 1224(E%), తేదీ 28.03.2020 ద్వారా పర్యావరణ అనుమతుల నుండి క్రింద తెల్పిన కొన్ని పనులను మినహాయించడమైనది.

1. గ్రామ చెరువులు లేదా ట్యాంకుల పూడిక తీయడం, గ్రామ రోడ్లు, చెరువులు లేదా గట్ల నిర్మాణం- %వీ+చీ=జు+ూ% లో చేపట్టబడే, ఇతర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు మరియు సమాజ పనులు కోసం
2. నీటిపారుదల లేదా తాగునీటి ప్రయోజనం కోసం బావులు తవ్వడం
3. భవనం కోసం పునాది తవ్వడం.
4. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనూ×%)వారి రోడ్డు వర్క్ నిమిత్తం వర్క్ ఆర్డర్ తేదీ 21.03.2024లోపు మంజూరు చేసిన యెడల తాత్కాలిక పర్మిట్ పొందుట కోసం ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ మినహాయించబడును.

రైతులు వ్యవసాయం కొరకు పంట భూములలో మట్టిని చదును చేసుకొనుటకు శాఖ పరమయిన అనుమతులు అవసరం లేదు.

కానీ సదరు త్రవ్విన మట్టిని అమ్మకము లేదా రవాణా చేయవలెనన్న ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ నియమావళి, 1966 ప్రకారం గనులు భూగర్భ శాఖ వారి అనుమతితప్పనిసరి.

దరఖాస్తుదారు చట్టబద్ధమైన అనుమతులను పొంది మందస్తూ సీనరేజ్ రుసుము, %ణవీఖీ డ వీజు=ꭙు%, అదనపు పరిగణన మొత్తం చెల్లింపులు చేసి, గనుల శాఖ ఖనిజ రవాణా పత్రము పొందిన పిదప మాత్రమే అనుమతించిన లీజు ప్రాంతం నుండి ఖనిజమును త్రవ్వి రవాణా చేయవలెను.

చిన్న తరహా ఖనిజ నియమావళి, 1966 నిబంధనలకు విరుద్ధంగా ఖనిజ త్రవ్వకాలు లీజు పొందిన ప్రాంతంలో గుర్తించిన యెడల లీజుదారుని పై చర్యలు తీసుకోబడతాయి. అనుమతి లేకుండా జిరాయితీ లేదా పట్టా భూములలో ఖనిజ త్రవ్వకాలు గుర్తించిన యెడలభూమి యజమాని పై చర్యలు తీసుకోబడతాయి.

కావున జిల్లా పరిధిలో అనుమతి లేకుండా గ్రావెల్ లేదా మట్టి త్రవ్వి తరలించిన యెడల ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ నియమావళి, 1966 ప్రకారం చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించడమైనదన్నారు కలెక్టర్ ప్రశాంతి.

### మహా శివరాత్రికి గోష్పాద క్షేత్రంలో..

# అధికారులు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలి

## పుణ్య స్నానాలు ఆచరించే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి: కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత



**కొవ్వూరు,** (రాయల్ జర్నలిజం) కొవ్వూరులో ఈ నెల 26న మహా శివరాత్రి పర్వదినం రోజున భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే విధంగా గోష్పాద క్షేత్రం లో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత పేర్కొన్నారు. శనివారం ఉదయం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో వివిధ సమన్వయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం గోష్పాద క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానంలో కొవ్వూరు పట్టణంలో నది తీర ప్రాంతంలో 10 పడవలు, 10 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికా రులను ఆదేశించారు. ఈ నెల 26 న మహాశివరాత్రి ఉత్సవాలు ప్రణాళికాబద్ధంగా నిర్వహిం చేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను సన్నద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సోమవారం నుంచి బుధవారం వరకు ఎక్కువ మంది భక్తులు కొవ్వూరు చేరుకునే అవకాశం ఉందన్నారు. ఈనెల 24 వ తేదీ సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత సుందరేశ్వరుల కళ్యాణ మహోత్సవం ప్రారంభమవుతుందన్నారు. 25 వ తేదీ మంగళవారం నిత్యా ఔపోసన, బలిహరణం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 26 వ తేదీ బుధవారం మహాశివరాత్రి పర్వదినం రోజున పుణ్య స్నానాలు, రుద్రాభిషేకాలు, అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో అభిషేకాలు ఉంటాయని తెలిపారు. గోష్పాద క్షేత్రంలో పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ దీపాలు, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్, టీ నాగేంద్ర కుమార్ ను ఆర్డీవో రాణి సుస్మిత ఆదేశించారు. పార్కింగ్, బందోబస్తు పగడ్బందీగా నిర్వహించాలని పోలీసు అధికారులు ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం స్నాన ఘట్టం యందు బారికెడ్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ ఏఈ, జి. మణికంఠ రాజును ఆదేశించారు. గోదావరి ఘాట్లను ఎటు వంటి అగ్ని ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఘాట్లను శుభ్రపరిచే విధంగా చర్య లు తీసుకోవాలని అగ్ని మాపక శాఖ అధికారులను ఆదేశించారు. ఘాట్ల ను శుభ్రపరిచే విధంగా మునిసిపల్ అధికారులతో కలిసి చర్యలు తీసుకోవాలని అగ్ని మాపక శాఖ అధికారులను కోరారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహా శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి, జి. దేవ కుమార్ మాట్లాడుతూ.. కొవ్వూరులో ఈనెల 25 అర్ధరాత్రి నుండి ట్రాఫిక్ కు అంతరాయం రాకుండా డైవర్షన్ చేయడం జరిగిందని తెలిపారు. కొవ్వూరు బైపాస్ నుండి ఏఎస్ఆర్ లాడ్జి దగ్గర నుండి డీఎస్పీ కార్యాలయం మీదుగా రైల్వే స్టేషన్ నుండి కాటన్ విగ్రహం వరకు ట్రాఫిక్ ను మళ్లించడం జరిగిందన్నారు. రాజమండ్రి నుంచి వచ్చే వాహనాలు కూడా కాటన్ విగ్రహం నుండి ఎ ఎస్ ఆర్ లాడ్జి వద్దకు ట్రాఫిక్ ను మళ్లించడం జరిగిందన్నారు. కావున ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి రాజేంద్రకుమార్, ఆర్ %డ%బి డిఈ, బివి రమణ, ఏఈ,ఏజీ ఆర్ బి,జి. మణి కంఠ రాజు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, జే.సంధ్య, ఇన్స్ క్టర్ ఆఫ్ ఫెసరీస్, పి కృష్ణవేణి, ఆలయ అర్చకులు యం. శ్రీనివాస మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ ఎన్ ఎస్ ఎస్ మెయిన్ కెనాల్ లైనింగ్ పనుల్ని..

## జూన్ నెల పదో తేదీ లోపు పూర్తి చేయాలి.: జిల్లా కలెక్టర్ టీ ఎస్ చేతన్

**పుట్టపర్తి,** (రాయల్ జర్నలిజం):హెచ్ ఎన్ ఎస్ ఎస్ మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు జూన్ నెల పదో తేదీ లోపు పూర్తి చేయాలి అని జిల్లా కలెక్టర్ టీ ఎస్ చేతన్ సంబంధిత ఇంజినీర్లు ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు హాల్ ఛాంబర్ నందు హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఇంజనీర్లతో,శ్రీ సత్య సాయి జిల్లా లో హంద్రనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువకు లైనింగ్ పనులు సంబంధించిన మ్యాపులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఎకరాకు మరియు చివర ఆయకట్టు ఉన్నంతవరకు నీళ్లు ఇవ్వాలని ఆదేశించారని. నీళ్లు ఇవ్వడానికి ఫేస్ -2 పనులు 260 కిలోమీటర్ నుండి 404 కిలోమీటర్ వరకు లైనింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని



ఇంజనీర్లు ఆదేశించారు.మడకశిర కాలువ పైన చెరువులన్నిటికీ నీరు అందజేయాలి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. జిల్లాలో లైనింగ్ పనులు పేస్ -2 నందు పనులు వేగవంతంగా జరగాలని ఇంజనీర్లు ఆదేశించారు. శ్రీ సత్య శ్రీ జిల్లాలో 260 కిలోమీటర్ల నుండి 404 కిలోమీటర్ల వరకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలవ లైనింగ్ పనులు చేపడుతున్నామని ఇంజనీర్లు, సికేపల్లి, కొత్తచెరువు, పుట్టపర్తి, బుక్కపట్నం, ముదిగుబ్బ, తలుపుల, ఎన్ పి కుంట, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కదిరి, నల్లచెరువు, తనకల్లు, మడకశిర బ్రాంచ్ కెనాల్, హిందూపూర్, లేపాక్షి, చిలమత్తూర్, పరిగి, మడకశిర మండలాలలో పనులు చేపడుతున్నామనికలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో HNSS,SE రాజ స్వరూప్ కుమార్ ,ఈ ఈ వెంకటేష్ శెట్టి, మురళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో విజిలెన్స్ తనిఖీలు




**విజయనగరం,** (రాయల్ జర్నలిజం) రాష్ట్ర నిఘా (విజిలెన్స్) విభాగం డైరెక్టర్, విజిలెన్స్ ఎస్.పి. బర్ల ప్రసాద్ ఆదేశాల మేరకు డెంకాడ మండలంలోని మూడు పెట్రోల్ బంక్ లలో శనివారం తనిఖీలు నిర్వహించినట్లు తనిఖీలకు నేతృత్వం వహించిన విజిలెన్స్ డి.ఇ. సత్యనారాయణ వెల్లడించారు. మోదవలసలో వున్న శ్రీ సత్యసాయి పెట్రోల్ బంక్, జొన్నాడలోని మార్తాండ ఏజెన్సీ, తిరుమల సత్యదేవ్ ట్రేడర్స్ పెట్రోల్ బంక్ లను విజిలెన్స్ అధికారులు, తూనికలు కొలతల అధికారుల బృందం తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. పెట్రోల్ ఉత్పత్తులు కొలతల మేరకు విక్రయిస్తున్నదీ లేనిదీ పరిశీలించడం జరిగిందని, సాంద్రత తగిన విధంగా వున్నదీ లేనిదీ పరిశీలించడం జరిగిందని, ఈ పెట్రోల్ బంక్ లలో రికార్డులు కూడా పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ రంగారెడ్డి, విజిలెన్స్ ఏ.ఇ. రవికిరణ్, ఎస్.ఐ. బి.రామారావు తదితరులు తనిఖీల్లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో ఇంటింటా చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్

## జిల్లా పంచాయితీ అధికారి భారతి సౌజన్య



**శ్రీకాకుళం,** (రాయల్ జర్నలిజం)ఇంటింటా చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని రెండురోజులపాటు నిర్వహిస్తున్నట్లు డీపీవో కె. భారతి సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాల్లో అధికారులంతా క్షేత్రస్థాయిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. ఉదయం 6 గంటలకే అధికారులంతా పంచాయతీల్లో విధులకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. రెండురోజుల్లో వంద శాతం చెత్త సేకరణ జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఉన్న చెత్త కుప్పలు, రోడ్ మార్జిన్, రోడ్ పక్కన పశువుల పేడదిబ్బలు తొలగించి, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలన్నారు. పేర్కొన్నారు. సేకరించిన చెత్త సేకరణ వివరాలను పీఆర్ ఆన్లైన్ యాప్లో నమోదు చేయాలని సూచించారు. చెత్త నుంచిసంపదతయారీకేంద్రాలపనితీరుపైప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లకు 27న సెలవు

## ప్రైవేటు యాజమాన్య పరిధిలో ఓటర్లకు పని సర్దుబాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం,** (రాయల్ జర్నలిజం) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లుగా ఉన్న కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజైన ఫిబ్రవరి 27వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘ ఉత్తర్వుల మేరకు ప్రత్యేక సాధారణ సెలవు (స్పెషల్ క్యాజువల్ లీవ్) మంజూరు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అలాగే పై ఎన్నికలకు ఓటు హక్కు కలిగి ఉన్న ప్రైవేట్ యాజమాన్యాలు/ సంస్థలలో పని చేస్తున్న వారి ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలను మంజూరు చేయాలని తెలిపారు. పోలింగ్ రోజున (ఫిబ్రవరి 27) వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా విధులకు ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతి లేదా షిఫ్ట్‌ల సర్దుబాట్లు, తక్కువ సమయం డ్యూటీ గంటలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఏపీలో ఒకే వ్యక్తి పేరుతో 42 ఓట్లు.. ఇంతకీ ఎవరా ప్రకాష్‌రాజు




అమరావతి : ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల హడావిడి కనిపిస్తుంది. ఈ నెల 27న పోలింగ్ జరగనుండగా.. ఓటర్ల జాబితాను అందుబాటులోకి తీసుకొచ్చారు. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో ఒక విచిత్రం కనిపించింది. ఒక వ్యక్తి పేరుతో ఏకంగా 42 ఓట్లు ఉన్నాయి. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో ఈ విచిత్రాన్ని చూసి అందరూ అవాక్కయ్యారు. ఈ 42 ఓట్ల అంశాన్ని విషయాన్ని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి కనిపిస్తోంది. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు.. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ స్థానానికి ఈ నెల 27న పోలింగ్ జరగనుంది.. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎన్నికల ప్రచారం కొనసాగుతండగా.. అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో ఓ విచిత్రం కనిపించింది. ఒకే వ్యక్తి పేరుతో ఏకంగా 42 ఓట్లు జాబితాలో కనిపించడం సంచలనంగా మారింది.కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో ఇలా ఒకే వ్యక్తి పేరుతో 42 ఓట్ల విచిత్రం కనిపించింది. ఒక వ్యక్తి పేరుతో ఓటర్ల జాబితాలో ఏకంగా 42 ఓట్లు నమోదు అయ్యాయి.. కాకపోతే ఆ వ్యక్తి వయసు, ఇంటి పేరు, డోర్ నంబర్లు, తండ్రి పేరు, బూత్‌ల వివరాలు మాత్రం వేర్వేరుగా ఉన్నాయి. ఈ విషయాన్ని గమనించిన పీడీఎఫ్ అభ్యర్థికి చెందిన మద్దతుదారులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పెనమలూరు నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో గురజా ప్రకాష్‌రాజు పేరుతో ఈ దరఖాస్తులు ఉన్నాయి. అసలు ఇంతకీ ఈ ప్రకాష్‌రాజు ఎవరో తెలియక అభ్యర్థుల ప్రతినిధులు కూడా అవాక్కయ్యారు. ఇలా ఒకే వ్యక్తి పేరుతో ఏకంగా 42 పేర్లు నమోదు కావడం విచిత్రంగా ఉంది.మరోవైపు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అధికారులు ఓటర్ల జాబితా ప్రకటించారు. ఈ ఓటర్ల జాబితా పార్లమెంట్, శాసనసభల ఓటర్ల జాబితాకు ఏ మాత్రం సంబంధం లేకుండా ఉంటుంది. ఓటుకు దరఖాస్తు చేసుకున్నవారు తమ ఓటు ఉందా.. లేదా? ఏ పోలింగ్ కేంద్రంలో? ఏ బూత్‌లో? ఏ సీరియల్‌లో ఉందో ఆన్‌లైన్లో తెలుసుకునే అవకాశం ఉంటుంది.ఓటర్లు గూగుల్ బ్రౌజర్‌లో ఏపీ ఎన్నికల వెబ్‌సైట్ https:///ceoandhra.nic.iఅను ఓపెన్ చేయాలి. అక్కడ కుడి వైపు ఎమ్మెల్సీ రిజిస్ట్రేషన్ 2024 అనే ఆప్షన్ ఉంటుంది. అక్కడ క్లిక్ చేయగానే నాలుగు ఆప్షన్లు వస్తాయి.. వాటిలో చివరి ఆప్షన్ 'సెర్చ్ యువర్ నేమ్'ను క్లిక్ చేయాలి. పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీలకు సంబంధించిన వివరాలతో పేజీ కనిపిస్తుంది. వాటిలో గ్రాడ్యుయేట్స్ కృష్ణా, గుంటూరును ఎంపిక చేయగానే.. ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకున్నపుడు ఓ ఐడీ ఉంటుంది.. అలా ఓటు వివరాలు తెలుసుకోవచ్చు. పేరు/ ఇంటి నంబరు నమోదు ద్వారా తెలుసుకోవచ్చు. ఇంటి నంబరును నమోదు చేసి క్లిక్ చేస్తే.. ఆ నంబరుతో ఎన్ని ఓట్లు ఉన్నాయో వివరాలు మొత్తం తెలుస్తాయి. అందులో ఓటుకు సంబంధించి అన్ని వివరాలు ఉంటాయి. ఏ పోలింగ్ కేంద్రంలో? ఏ బూత్‌లో? ఉందో తెలుస్తుంది

# ఎయిర్ పోర్ట్‌లో ఓ వ్యక్తి సరదాగా చెప్పిన మాట అతనికి ఎన్ని కష్టాలు తెచ్చిందో చూడండి!

ఢిల్లీ :మన నోరు ఎంత అదుపులో ఉంటే మనం అంత బాగుంటాం.. ఏంటి నీతి వ్యాక్యాలు చెబుతున్నారు అనుకుంటున్నారా? ఈ మాట ఓ వ్యక్తి విషయంలో వంద శాతం పనిచేస్తోంది. ఎందుకంటే.. ఎయిర్ పోర్ట్‌లో మరికొద్ది నిమిషాల్లో విమానం ఎక్కి వెళ్లాల్సిన వ్యక్తి ఏకంగా జైలు పాలయ్యాడు. అందుకు కారణం అతను సరదాగా అన్న ఒక్క మాట. కోజికోడ్‌లోని పయ్యోలికి చెందిన రిషద్ అనే వ్యక్తి బుధవారం సాయంత్రం కొచ్చి ఎయిర్ పోర్ట్ నుంచి కౌలాలంపూర్‌కు వెళ్లాల్సింది. అందుకోసం బ్యాగులంతా మంచి సర్దుకొని ఎయిర్ పోర్ట్‌కు వచ్చాడు. కానీ, అతని క్యాబిన్ లగేజ్ బరువు ఎక్కువగా ఉందని భద్రతా సిబ్బంది చెప్పడంతో.. అంత బరువు ఏముంది.. బహుషా నా బ్యాగ్‌లో బాంబు ఉందేమో అని అన్నాడు.ప్రతిసారి లగేజ్ ఓవర్ వెయిట్ ఉందని చెకింగ్ సిబ్బంది అంటున్నారే కోపం, అసహనంతో అతను బాంబు ఉంది అనే మాట అన్నాడు. అంతే భద్రతా సిబ్బంది వెంటనే అలెర్ట్ అయిపోయిరు. అతని బ్యాగు మొత్తం వెతికారు. బాంబు దొరకలేదు. వాళ్లకు చిర్రెత్తుకొచ్చింది. రూల్స్ ప్రకారం అతని మొత్తం లగేజ్‌ను సెర్చ్ చేసి, బాంబు ఉందని అబద్ధం చెప్పి, భద్రతా సిబ్బంది పనులకు ఆటంకం కలిగించినందుకు అతన్ని పోలీసులకు అప్పగించారు. కేరళా పోలీసులు రిషద్‌ను అదుపులోకి తీసుకొని నెడుంబస్సేరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాంబు పుకార్లు వ్యాప్తి చేసినందుకు అతనిపై బీఎన్‌ఎస్ సెక్షన్ 353(3) కింద, అలాగే భద్రతా సిబ్బందిని తప్పుదారి పట్టించిన కారణంగా కేరళా పోలీస్ చట్టం 118(బీ) కింద రిషద్‌పై కేసు నమోదు చేశారు.దీంతో ఒక రోజు రిషద్ జైల్లో ఉండాల్సి వచ్చింది. గురువారం బెయిల్‌పై విడుదల య్యా ఓడు రిషద్. భద్రతా సిబ్బందికి కాస్త ఓపికగా సరైన సమాధానం చెప్పి ఉంటే హ్యాపీగా మలేషియా వెళ్లిపోయేవాడు. కానీ ఫ్రస్టేషన్‌లో నోరు జారి జైలు పాలయ్యాడు. అయితే బాంబు అనే పదం ఎయిర్ పోర్ట్ పరిసరాల్లో పలకడం కూడా నేరమేనని భద్రతా సిబ్బంది చెబుతున్నారు. రిషద్ అలా అన్నం దుకే రూల్స్ ప్రకారం అన్ని బ్యాగులు వెతకాల్సి వచ్చిందని, అయితే రిషద్ కారణంగా మలేషియా వెళ్లాల్సిన విమానం ఏమి రద్దు కాలేదు. టైమ్ ప్రకారం ఆ విమానం వెళ్లిపోయింది.

# 70 ఏళ్ల యాచకురాలిపై 30 ఏళ్ల యువకుడు అఘాయిత్యం.. 70 రోజుల తర్వాత కేసు..!



హైదరాబాద్: 70 ఏళ్ల వృద్ధురాలిపై 30 ఏళ్ల యువకుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఆ వృద్ధురాలి తలకు తీవ్ర గాయమై మరణించింది. అయితే.. ఈ ఘటన జరిగి సుమారు 70 రోజులు గడుస్తుండగా.. ఇప్పుడు పోలీసులు కేసు నమోదు చేశారు. అది కూడా రాచకొండ సీపీ సుధీర్ బాబు సీరియస్ అయితే గానీ.. ఈ ఘటనపై కేసు నమోదు చేయలేదు.70 ఏళ్ల యాచకురాలిపై 30 ఏళ్ల యువకుడు అఘాయిత్యానికి పాల్పడితే.. 70 రోజుల తర్వాత కేసు నమోదైంది. అది కూడా రాచకొండ సీపీ దృష్టికి వెళ్లి, ఆయన సీరియస్ అయితే గానీ.. సిబ్బందిలో కదలిక రాలేదు. ఈ ఘటన.. రంగారెడ్డి జిల్లా యాచారంలో జరిగింది. యాచారం మండలం మాల్ గ్రామంలోని ఎస్బీఐ బ్యాంకు ముందు 70 ఏళ్లు ఉండే ఓ వృద్ధురాలు భిక్షాటన చేస్తూ అక్కడే పడుకుంటూ ఉంటుంది. అయితే.. గతేడాది డిసెంబర్ 9వ తేదీన స్థానికంగా సెంట్రింగ్ పనులు చేసే వచ్చిన 30 ఏళ్ల యువకుడు.. వృద్ధురాలు ఒంటరిగా ఉండటాన్ని గమనించారు. కామంలో కళ్లు మూసుకుపోయిన ఆ పశువుకు.. ఆమె వయసు కనిపించలేదు. పని నుంచి ఇంటికి వెళ్తూ ఆ వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడు.అయితే.. యువకుడిని ప్రతిఘటించే క్రమంలో వృద్ధురాలి తలకు తీవ్ర గాయం కావడంతో.. ఆ కామాంధుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఆ తర్వాత వృద్ధురాలు మృతి చెందింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వృద్ధురాలి మృతిపై పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో.. ఘటనా స్థలికి వచ్చిన యాచారం పెట్రోలింగ్ సిబ్బంది పరిశీలించారు. సీసీ ఫుటేజీని పరిశీలించగా.. వృద్ధురాలిపై యువకుడు అఘాయిత్యం చేసినట్టుగా గుర్తించారు. ఆ పూర్తి వివరాలను యాచారం సీఐ నరసింహారావుకు సైతం వివరించారు.అయితే.. ఈ విషయాన్ని సీఐ నరసింహా అంత సీరియస్‌గా తీసుకోలేదు. భిక్షాటన చేసే వృద్ధురాలే కదా.. ఎవరూ అడగరని కేసు కూడా నమోదు చేయనట్టు తెలుస్తోంది. కట్ చేస్తే.. సుమారు 70 రోజుల గడిచిపోగా.. ఎలా వచ్చిందో కానీ.. రాచకొండ సీపీ సుధీర్బాబు దృష్టికి ఈ విషయం వచ్చింది. దీంతో.. ఈ విషయానికి సంబంధించిన వివరాలు ఆరా తీయగా.. కేసు నమోదు చేయలేదని తెలిసింది. దీంతో.. పోలీసులపై సీపీ సుధీర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో.. ఈ ఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే.. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపురం రికార్డు.. దేశంలోనే మొట్టమొదటిది.. విశేషాలివే..!



హైదరాబాద్: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేక సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి 23వ తేదీన అత్యంత వైభవనంగా నిర్వహించే స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేకాన్ని హాజరుకావాలని సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆలయ అర్చకుల బృందం ఇప్పటికే ఆహ్వానాలు అందించారు. అయితే.. యాదగిరిగుట్ట దేవస్థాన గోపురం రికార్డుకెక్కింది. దేశంలో ఎత్తైన స్వర్ణ గోపురంగా యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిలవటం విశేషం తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 23వ తేదీన దేవస్థాన స్వర్ణ విమాన గోపురానికి మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డిని ఆలయ పూజారులు ఆహ్వానించగా.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను కూడా ఆహ్వానించారు. శుక్రవారం (ఫిబ్రవరి 21న) యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన పూజారి, ఆలయ కార్యనిర్వహణ అధికారులతో కూడిన బృందం ఎర్రవెల్లి నివాసంలో కేసీఆర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. మార్చి 1 నుంచి 11 వరకు జరిగే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు సైతం హాజరు కావాల్సిందిగా కేసీఆర్‌ను ఆలయ పూజారులు కోరారు.అయితే.. కేసీఆర్ హయాంలో యాదగిరిగుట్టను పునర్నిర్మాణం చేసి.. అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన విషయం తెలిసిందే. కాగా.. ఆలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం పనులకు కేసీఆర్ హయాంలోనే శ్రీకారం చుట్టగా.. ఆ పనులు ఇప్పుడు పూర్తయ్యాయి. కాగా.. ఈ నెల 23న స్వర్ణ విమాన గోపురానికి మహాకుంభాభిషేకం నిర్వహించనున్నారు.

స్వర్ణ విమాన గోపురం విశేషాలివే..

స్వర్ణ విమాన గోపురం ఎత్తు 50.5 అడుగులు కాగా.. గోపురం వైశాల్యం 10,759 చదరపు అడుగులు. గోపురానికి స్వర్ణతాపడానికి మొత్తంగా 68 కిలోల బంగారాన్ని ఉపయోగించారు. డిసెంబరు ఒకటో తేదీ, 2024లో స్వర్ణ తాపడం పనులు ప్రారంభించగా.. ఫిబ్రవరి 18, 2025న తాపడం కవచాల బిగింపు పనుల పూర్తయ్యాయి. అయితే.. బిగింపు పనులకు అయిన మొత్తం ఖర్చు.. రూ.5.10 కోట్లు. రాగి రేకులకు అయిన ఖర్చు రూ.12 లక్షలు. మొత్తంగా.. సుమారు రూ.70 కోట్ల వరకు ఖర్చయినట్టు అంచనా. దేశంలోనే మొట్టమొదటి ఎత్తైన స్వర్ణ గోపురంగా రికార్డుకెక్కటం గమనార్హం.యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డికి.. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, ఆలయ ఈవో, అర్చకులు.. గురువారం (ఫిబ్రవరి 20న) ఆహ్వాన పత్రికను అందించారు. ఈ నెల 23న శ్రీ లక్ష్మీ నరసింహ దేవస్థానంలో బంగారు స్వర్ణ గోపురం మహా కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. వానమామలై మఠం 31వ పీఠాధిపతి రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ మహోత్సవం నిర్వహించనున్నారు.

# మహాశివరాత్రికి శైవక్షేత్రాలకు వెళ్తున్నారా.. 4 రోజులు భారీగా స్పెషల్ బస్సులు.. ఈ రూట్లలోనే..!



హైదరాబాద్: మహాశివరాత్రి సందర్భంగా.. టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త వినిపించింది. ప్రముఖ శైవక్షేత్రాలైన వేములవాడతో పాటు కీసరగుట్ట, ఏడుపాయల, బీరంగూడ లాంటి ప్రాంతాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడిపించనున్నట్టు టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. ఈ మేరకు.. హైదరాబాద్ నుంచి నగర చుట్టుపక్కల ఉన్న శైవక్షేత్రాలు వెళ్లే భక్తులకు 440 స్పెషల్ బస్సులను నడిపించనుండగా.. వేమలవాడకు 778 స్పెషల్ బస్సు సర్వీసులను నడిపించనున్నట్టు ప్రకటించారు.ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున శైవక్షేత్రాలను దర్శిస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త వినిపించింది. ప్రముఖ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం.. భారీగా స్పెషల్ బస్సులను నడిపించనున్నట్టు ప్రకటించింది. ఇందులో భాగంగా.. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల నుంచి ఏకంగా 440 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు.హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల నుంచి కీసరగుట్ట, ఏడుపాయల, బీరంగూడతో పాటు పలు శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు సజ్జనార్ ప్రకటించారు. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి సందర్భంగా.. ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు నాలుగు రోజులపాటు స్పెషల్ బస్సులు భక్తులకు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ స్పెషల్ బస్సు సర్వీసులను వినియోగించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రయాణికులను సజ్జనార్ కోరారు.సికింద్రాబాద్ నుంచి కీసరగుట్టకు 90 బస్సులు అందుబాటులో ఉంటాయని ప్రకటించగా.. ఈసీఐఎల్ క్రాస్ రోడ్డు నుంచి 100 బస్సులు ఉండనున్నట్టు తెలిపారు. ఇక.. అమ్ముగూడ నుంచి కీసరకు 70 స్పెషల్ బస్సులు నడుపనున్నట్టు తెలిపారు. ఉప్పల్ రింగ్ రోడ్డు కీసరకు నుంచి 25 బస్సులు రాకపోకలు సాగించనున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా.. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి కీసరగుట్టకు మొత్తం 285 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని సజ్జనార్ వెల్లడించారు.ఇక.. సీబీఎస్ బస్ట్ స్టేషన్ నుంచి.. మెదక్‌లోని ఏడుపాయలకు 125 ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపిస్తున్నట్టు సజ్జనార్ ప్రకటించారు. అంతేకాకుండా పటాన్ చెరు నుంచి బీరంగూడకు 30 బస్సులు రాకపోకలు సాగిస్తాయన్నారు. మొత్తం అన్ని రూట్లలో కలిపి.. 440 స్పెషల్ బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రయాణికులకు ఏమైనా సందేహాలు ఉంటే 9959226160 (కోఠి), 9959226154 (రేతిఫైల్ బస్ స్టేషన్) నెంబర్లను సంప్రదించాలని సూచించారు.ఇదిలా ఉంటే.. దక్షణకాశిగా పేరొందిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి ఏకంగా 778 ప్రత్యేక బస్సులు నడిపించనున్నట్టు టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి వేడుకలకు.. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో రానున్న నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించింది.కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ రీజియన్లలోని వివిధ డిపోల నుంచి ఈనెల 25 నుంచి 27 వరకు 778 అదనపు బస్సులు నడిపించనున్నట్లు ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి. రాజు తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు సర్వీసులను ఉపయోగించుకుని వేములవాడకు సురక్షితంగా చేరుకుని.. ఆలయంలో జరిగే మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# ముగ్గురు ఐపీఎస్ అధికారులకు షాకిచ్చిన కేంద్ర హోం శాఖ! 24 గంటల్లో అక్కడ రిపోర్ట్ చేయండి..!



హైదరాబాద్: తెలంగాణలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ముగ్గురు ఐపీఎస్‌లకు కేంద్ర హోం శాఖ షాకిచ్చింది. ప్రస్తుతం ఉన్న పోస్టుల నుంచి రిలీవ్ చేస్తూ.. 24 గంటల్లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ ముగ్గురు ఐపీఎస్‌లు ఎవరంటే.. అంజనీ కుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతి. ఈ ముగ్గురిని వెంటనే రిలీవ్ చేయాలని హోం శాఖ ఆదేశాలిచ్చింది. డీజీ అంజనీ కుమార్ ఏపీ క్యాడర్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు. ఆయన తెలంగాణ డీజీపీగా కూడా గతంలో పనిచేశారు. అభిషేక్ మహంతి ప్రస్తుతం కరీంనగర్ సీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అభిలాష బిస్త్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అంజనీ కుమార్, అభిలాష బిస్త్ డీజీ ర్యాంక్‌లో ఉండగా, అభిషేక్ మహంతి ఎస్పీ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు.కాగా ఈ ముగ్గురి కి కేవలం 24 గంటల సమయం మాత్రమే ఇచ్చిన కేంద్ర హోం శాఖ వెంటనే ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని ఆదేశాలిచ్చింది. అయితే ఈ ఆదేశాలపై ఐపీఎస్‌లు కొంత సమయం కావాలని కోరే అవకాశం ఉంది. మూడు నెలల క్రితం ముగ్గురు ఐఏఎస్ అధికారులను ఇలాగే బదిలీ చేసింది కేంద్ర ప్రభుత్వం. తాజాగా ఈ ముగ్గురు ఐపీఎస్‌లకు షాక్ ఇచ్చింది. తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి వీళు ఇక్కడే ఉన్నారు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో ఈ ముగ్గురిని కూడా కేంద్రం ఏపీకి అలాట్ చేసింది. కానీ, ఆ నిర్ణయాన్ని వీరు ముగ్గురు సవాల్ చేస్తూ క్యాట్‌ని ఆశ్రయించారు. అక్కడ వీరి అలాట్‌మెంట్‌కు సంబంధించిన వాదనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

# అబ్బబ్బ ఏం రుచి.. హైదరాబాద్‌లో చికెన్, గుడ్లు ఫ్రీ.. ఎగబడ్డ జనం

హైదరాబాద్: చికెన్ తిందామంటే వామ్మో బర్డ్ ఫ్లూ వస్తుందేమో అన్న భయం.. అలాంటిది ఏం ఉండదు అని నిపుణులు చెబుతున్నా.. ఎందుకు లే బాబు రిస్క్ అనుకుంటున్నారు జనాలు. దీంతో చికెన్ సేల్స్ విపరీతంగా తగ్గాయి. దీంతో చికెన్ వ్యాపారులు, పౌల్ట్రీ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ క్రమంలోనే.. ప్రజలకు అవగాహన కల్పించేందుకు పౌల్ట్రీ బ్రీడర్స్ కో-ఆర్డినేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక చికెన్ మేళాలు ప్రారంభించారు నిర్వాహకులు. చికెన్‌తో రకరకాల డిష్‌లు తయారు చేసి ఫ్రీగా పంపిణీ చేశారు. ఉడకబెట్టిన చికెన్, గుడ్లు తింటే ఏమీ అవ్వదు అని చాటి చెప్పేందుకు ఫ్రీ చికెన్, ఎగ్ మేళాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ ఉప్పల్‌లో నిర్వహించిన మేళాలో ఉచిత చికెన్ ఫ్రై ఐటెమ్స్, ఎగ్ తినేందుకు నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు. ఇలా జంట నగరాల్లో 6 చోట్ల మేళాలను నిర్వహించారు. ప్రతి చోటా 200 కిలోల చికెన్ స్నాక్స్, 2,000 ఎగ్స్‌తో సంబంధిత స్నాక్స్ ప్రజలకు పంపిణీ చేశారు. రాబోయే కొద్ది రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని మరో 250 ప్రదేశాలలో ఇలాంటి శిబిరాలను నిర్వహించాలని నిర్వాహకులు యోచిస్తున్నారు.చికెన్, గుడ్లు తినే విషయంలో ఎలాంటి అపోహలు వద్దని నిపుణులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని.. ప్రపంచ ఆరోగ్య సంస్థ రిపోర్ట్ ప్రకారం ఉడికించిన, వేయించిన చికెన్, ఎగ్స్ తినడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవని చెబుతున్నారు. తక్కువ కాస్ట్‌లో౩౦% ఎక్కువ పోషకాలు లభించే చికెన్, గుడ్డును పక్కన పెట్టొద్దంటున్నారు. ప్రభుత్వం కూడా చికెన్, కోడిగుడ్లను కొనేలా ప్రోత్సహించేందుకు మేళాలు నిర్వహించాలని అధికారులకు సూచించింది.

# కుప్పకూలిన ఎస్ఎల్బీసీ సొరంగం.. టన్నెల్‌లో 50 మంది కార్మికులు..!



హైదరాబాద్: శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్‌లో ప్రమాదం జరిగింది ..ఎస్ఎల్బీసీ సొరంగం కుప్పకూలింది. 14వ కి.మీ దగ్గర మూడు మీటర్ల మేర పైకప్పు కుంగింది. ఎడమ వైపు సొరంగం 14వ కిలో మీటర్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఎడమవైపు సొరంగం వద్ద 4 రోజుల క్రితం మళ్లీ పనులు మొదలయ్యాయి. ఇవాళ ఉదయం పనులు జరుగుతుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాద సమయంలో టన్నెల్‌లో 50 మంది కార్మికులు ఉన్నట్లు అంచనాలు వస్తున్నాయి. ఘటనా స్థలానికి వెళుతున్నారు నాగర్ కర్నూల్ ఎస్పీ భవ్ గైక్వాడ్. ఐదుగురు కార్మికులు అందులో చిక్కుకుపోయినట్లు చెబుతున్నారాయన. వారిని రక్షించేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరా తీస్తున్నారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో సంఘటనా స్థలానికి బయల్దేరినట్టుగా తెలిసింది.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదం పై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టన్నెల్ వద్ద పై కప్పు కూలి పలువురికి గాయాలైన సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్. ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, ఇరిగేషన్ విభాగం అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు అందించాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక హెలీకాప్టర్ లో ప్రమాదం జరిగిన ప్రాంతానికి బయలుదేరారు.

# ఎవర్రా మీరు ఇంత టాలెంటెడ్ ఉన్నారు? దొంగసొమ్ముతో గర్ల్ ఫ్రెండ్స్‌తో కుంభమేళాకు.. తిరిగొచ్చాకా ఏం జరిగిందంటే..?



ఢిల్లీ : యూపీలోని ప్రయాగ్ రాజ్ లో 144 సంవత్సరాల తర్వాత జరుగుతున్న మహా కుంభమేళాలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొంటున్నారు. మరో నాలుగు రోజులలో మహాకుంభమేళా ముగియనుంది. ఇప్పటికీ కూడా అనేక మంది కుంభమేళాకు వెళ్తున్నారు. ఈ సారి జరుగుతున్న కుంభమేలా 144 ఏళ్లకు వచ్చే ఆధ్యాత్మిక కార్యక్రమం కావడంతో ఇందులో పాల్గొనాలని, త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించాలని చాలా మంది భావిస్తున్నారు. ఎవరికి తోచిన విధంగా వాళ్లు కుంభమేళాకు వెళ్తున్నారు. కొంతమంది రైళ్ల, బస్సులు, కార్లలో కుంభమేళాకు వెళ్తున్నారు. అలాగే కొంతమంది ఆటోలో కూడా కుంభమేళాకు వెళ్లిన వాళ్లు ఉన్నారు. అయితే వీళ్లంతా కష్టపడి సంపాదించిన డబ్బులతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు.కానీ ఇండోర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు దొంగతనం చేయగా వచ్చిన రూ.7 లక్షల డబ్బుతో తమ లవర్లతో కలిసి కుంభమేళాకు వెళ్లారు. కానీ ఇంటికి వచ్చిన తరువాత ఇద్దర్నీ అరెస్ట్ చేసి పోలీసులు ఊహించని షాకిచ్చారు. ఇద్దరు వ్యక్తులను అజయ్ శుక్లా, సంతోష్ కోరిగా గుర్తించారు, వీరిపై ఇప్పటికే ఇండోర్‌లో 15కి పైగా దొంగతనం కేసులు నమోదయ్యాయి. ఇండోర్‌లోని ద్వారకాపురిలో గత 15 రోజుల్లో దోపిడీ సంఘటనలు పెరుగుతున్నాయని పోలీసులకు సమాచారం అందింది. ఈ ప్రాంతంలోని నాలుగు ఇళ్లలో దొంగతనం జరిగిందని వచ్చిన ఫిర్యాదు ఆధారంగా, నిందితులను పట్టుకునే ందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దొంగతనం జరిగిన ప్రాంతంలో లభించిన ఫింగర్‌ప్రింట్స్ ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించారు. వారి మొబైల్ ఫోన్‌లను ట్రాక్ చేయగా.. వారిద్దరూ మహా కుంభమేళాకు వెళ్లినట్లుగా తేలింది. దీంతో వారు ఇండోర్‌కు తిరిగి వచ్చిన తర్వాత పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దొంగిలించబడిన డబ్బులో ఎక్కువ భాగాన్ని మహా కుంభమేళాతో సహా వారి లవర్ల కోసం ఖర్చు చేశారని డీసీపీ రిషికేశ్ మీనా ఒక ప్రకటనలో తెలిపారు. వారి వద్ద నుంచి రూ.4 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. దొంగతనం చేస్తూ తప్పుడు మార్గంలో వెళ్తూ కూడా కుంభమేళాకు వెళ్లిన ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# కెనడా చరిత్రలోనే అతిపెద్ద బంగారం దోపిడీ.. పంజాబ్‌లో సూత్రధారి..!



ఢిల్లీ : అది 2023 ఏప్రిల్ 17.. కెనడా దేశ చరిత్రలోనే ఎప్పుడూ జరగనంత అతి పెద్ద దొంగతనం జరిగింది. అది కూడా ఏకంగా రూ. 130 కోట్లు (20 మిలియన్ కెనడియన్ డాలర్లు) విలువైన 400 కిలోల బంగారు కడ్డీలు, కరెన్సీ కట్టలు చోరీకి గురయ్యాయి. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఆ బంగారం విలువ భారత కరెన్సీలో రూ. 200 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. కెనడాలోని టొరంటో నగరంలో ఉన్న పియర్సన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఈ దొంగతనం జరిగింది. ఇది జరిగి రెండేళ్లు గడిచింది. కానీ ఇప్పుడు మళ్లీ ఈ అంశం కొత్తగా తెరపైకి వచ్చింది. ఇంత భారీ దోపిడీకి సూత్రధారిగా భావిస్తున్న వ్యక్తి సిమ్రాన్ ప్రీత్ పనేసర్ భారతీయుడు కావడం ఒక అంశమైతే.. మొహాలీ (పంజాబ్)లోని ఆయన నివాసంపై భారత దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు జరపడంతో మళ్లీ ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కేవలం సోదాలే కాదు.. 32 ఏళ్ల సిమ్రాన్ ప్రీత్ పనేసర్‌తో పాటు ఆయన భార్య ప్రీతిని చండీగఢ్ ఈడీ కార్యాలయంలో అధికారులు రోజం తా ప్రశ్నిం చారు. ఇంతకీ రెండేళ్ల క్రితం టొరంటో విమానా శ్రయంలో ఏం జరిగింది? అంత పెద్ద దొంగతనం ఎలా జరిగింది?

**స్విట్జర్లాండ్ నుంచి కెనడాకు బంగారం**

2023లో స్విట్జర్లాండ్‌లో విలువైన లోహాల శుద్ధి కర్మాగారమైన వాల్కాంబి నుంచి కెనడాలోని టొరంటో-డొమినియన్ బ్యాంక్ సుమారు 400 కిలోల బంగారం తరలించే ఒప్పందం కుదిరింది. అదే ఏడాది ఏప్రిల్ నెలలో స్విస్ రిటైల్ బ్యాంక్ “రైఫీసెన్ ష్వీజ్” దాదాపు ౨2.7 మిలియన్ల కెనడియన్ డాలర్ల కరెన్సీ, 53 కేజీల బంగారాన్ని వాంకోవర్ బులియన్ అండ్ కరెన్సీ ఎక్స్ఛేంజ్‌కు కరెన్సీని రవాణా చేయాలనుకుంది. మొత్తంగా 2 స్విట్జర్లాండ్ కంపెనీలు పెద్ద మొత్తంలో బంగారం, కరెన్సీని కెనడాకు సురక్షితంగా తరలించేందుకు బ్రింక్స్ స్విట్జర్లాండ్ లిమిటెడ్ సంస్థ, బ్రింక్స్ ఎయిర్ కెనడా సంస్థలతో ఒప్పందం చేసుకున్నాయి. వాటిని ఒక కంటైనర్‌లో భద్రపరిచి కెనడాలోని టొరంటో పియర్సన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేర్చడం వరకు సాఫీగానే సాగింది. కానీ ఆ తర్వాతే మొత్తం కథ ఊహించని మలుపు తిరిగింది.

**నకిలీ షిప్పింగ్ డాక్యుమెంట్లతో ఘరానా చోరీ**

కంటైనర్‌లో కెనడా చేరుకున్న బంగారాన్ని దోచుకునేందుకు చాలా ముందు నుంచే వ్యూహాలు, ప్రణాళికలు సిద్ధమయ్యాయి. 2023 ఏప్రిల్ 17 మధ్యాహ్నం గం. 3.56కు టొరంటో పియర్సన్ ఎయిర్‌పోర్ట్ చేరుకున్న ఎయిర్ కెనడా కార్గో విమానం నుంచి బంగారం, కరెన్సీతో కూడిన కంటైనర్‌ను దించి సాయంత్రం గం. 5.50కు ఎయిర్ కెనడా హోల్డింగ్ ఫెసిలిటీ (కంటైనర్లను తాత్కాలికంగా భద్రపరిచే ప్రాంతం)కు తరలించింది. కాసేపటికే.. అంటే సరిగ్గా సాయంత్రం గం. 6:32కు ఐదు టన్నుల ట్రక్కు ఎయిర్ కెనడా కార్గో బేకు చేరుకుంది. దాని డ్రైవర్ నకిలీ షిప్పింగ్ పత్రాన్ని సమర్పించాడు. ఎయిర్ కెనడా సిబ్బంది ఫోర్క్‌లిఫ్ట్ ఉపయోగించి బంగారం, విదేశీ కరెన్సీతో కూడిన కంటైనర్‌ను ట్రక్కుపైకి ఎక్కించారు. లోడ్ చేసిన తర్వాత, ట్రక్కు హైవే 401లో పశ్చిమాన ఉన్న డిక్సన్ రోడ్‌లో ప్రయాణించి, ఆపై మిల్టన్‌కు ఉత్తరాన ఉన్న గ్రామీణ ప్రాంతంలోకి వెళ్లిపోయింది. కొన్ని గంటల తర్వాత, బ్రింక్స్ కెనడా ట్రక్ ఆ షిప్‌మెంట్‌ను తీసుకోవడానికి వచ్చింది. ఆ ట్రక్ సిబ్బంది తమ దగ్గరున్న అసలైన షిప్పింగ్ డాక్యుమెంట్లను చూపించారు. ఎయిర్ కెనడా సిబ్బంది ఆ కంటైనర్ కోసం వెతికారు. కాసేపటి తర్వాత వారికి అసలు విషయం అర్థమైంది. నకిలీ పత్రాలతో ఆ కంటైనర్‌ను అప్పటికే తీసుకెళ్లిపోయారని గ్రహించిన సిబ్బంది విషయాన్ని కెనడా పోలీసులకు ఫిర్యాదు చేశారు.సాధారణంగా కార్గో విమానాల్లో వచ్చే సరుకును వేబిల్, ఇతర షిప్పింగ్ డాక్యుమెంట్లను చూపించి సంబంధిత వ్యాపార సంస్థలు తీసుకెళ్తుంటాయి. ఆ రకంగా అక్కడ జరిగే రోజువారీ కార్యకలాపాలను గమనించిన ఘరానా దొంగలు.. ముందు రోజు సముద్ర ఆహార కంటైనర్ కోసం ఉపయోగించిన వేబిల్, షిప్పింగ్ డాక్యుమెంట్లలో మార్పులు చేసి.. బంగారం కంటైనర్‌ను కొట్టేశారు.

**కెనడాలో తీగలాగితే.. పంజాబ్‌లో డొంక కదిలింది**

కెనడా పోలీసుల దర్యాప్తులో ఈ దొంగతనానికి ప్రధాన సూత్రధారి సిమ్రాన్ ప్రీత్ పనేసర్‌గా గుర్తించారు. అతిపెద్ద బంగారు దోపిడీలో పాల్గొన్న 9 మంది అనుమానితులలో పనేసర్ ఒకరు. దొంగతనం జరిగిన వెంటనే ఆయన కెనడా వదిలి భారత్‌కు పారిపోయినట్టు కెనడియన్ రికార్డుల్లో ఉంది. కెనడా అధికారులు ఇచ్చిన సమాచారం.. దర్యాప్తులో వెల్లడైన విషయాల ఆధారంగా శుక్రవారం నాడు మొహాలీలోని సెక్టార్ 79లోని పనేసర్ ఇంట్లో ఉదయం గం. 7.00 నుంచి ఈడీ అధికారులు దాడులు ప్రారంభించారు. ఉదయం గం. 9.00 తర్వాత, పనేసర్, ఆయన భార్య ప్రీతిని చండీగఢ్ ఈడీ కార్యాలయంలో ప్రశ్నించారు. ఈడీ విచారణలో ఏం బయటపడింది అన్న విషయంపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే తాము పనేసర్ నివాసంలో ఎలక్ట్రానిక్ పరికరాలు, పత్రాలను స్వాధీనం చేసుకున్నామని, వాటిని విశ్లేషిస్తున్నామని ఈడీ అధికారులు తెలిపారు. అలాగే హోషియార్‌పూర్‌లోని అతని మామ వ్యాపార సంస్థలను కూడా సోదాలు చేసినట్టు తెలిపారు.

# తిరుమల శ్రీవారి లక్ష్మీ కాసుల హారాన్ని కళ్లారా చూసే మహద్భాగ్యం..!



అమరావతి : తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. గురువారం నాడు 59,776 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 22,386 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.24 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 30 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ఎనిమిది నుంచి 10 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి లక్ష్మీ కాసుల హారాన్ని నేడు ఊరేగించనున్నారు టీటీడీ అధికారులు. శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ రాత్రి గరుడ వాహనసేవ అత్యంత వైభవంగా జరుగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు తనకు ప్రీతిపాత్రమైన గరుడవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.శ్రీవారి గరుడసేవకు ఆలయంలో టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆలయంలో ప్రత్యేక పుష్ప, విద్యుత్ దీపాలంకరణలు పూర్తి చేశారు. భక్తులకు అన్నప్రసాదాలు, మంచినీరు, పాలు, మజ్జిగ పంపిణీ చేయనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విజిలెన్స్, పోలీస్ విభాగాల సమన్వయంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్ తో పాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.గరుడసేవలో స్వామివారికి అలంకరిం చేందుకు తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం నుంచి శనివారం మధ్యాహ్నం 2 గంటలకు తిరుమల శ్రీవారి లక్ష్మీహారాన్ని ఊరేగింపుగా తీసుకెళతారు. కల్యాణ వెంకటేశ్వర స్వామివారికి అలంకరిస్తారు. అలాగే- తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆల యం నుంచి ఈ ఉదయం శ్రీ ఆండాళ్ అమ్మవారి మాలల ఊరేగింపు ప్రారంభమ వుతుంది. నగర వీధుల్లో ఊరేగింపుగా 11 గంటలకు శ్రీనివాసమంగాపురానికి చేరుకుంటాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి అనంత తేజోమూర్తి అయిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు బకాసుర వధ అలంకారంలో సర్వభూపాల వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటలకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవా యిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

# MEA Calls Reports Of USAID Funding Charges 'Deeply Troubling': 'This Has Led To Concerns About...'



India on Friday said the revelations about USAID funding for certain activities in the country are "deeply troubling" and have led to concerns about foreign interference in its internal affairs.Ministry of External Affairs (MEA) spokesperson Randhir Jaiswal said relevant departments and authorities are looking into the information put out by the United States administration regarding certain US activities and funding."We have seen information that has been put out by the US administration regarding certain US activities and funding. These are obviously very deeply troubling," Jaiswal said.Addressing an event in Miami on Thursday, US President Donald Trump questioned the United States Agency for International Development's (USAID) funding of USD 21 million for voter turnout in India and wondered whether it was trying to get someone else elected."This has led to concerns about foreign interference in India's internal affairs. Relevant departments and agencies are looking into this matter. It would be premature to make a public comment at this stage, so relevant authorities are looking into it and hopefully, we can come up with an update on that subsequently," Jaiswal said.

# Delhiites At Risk Of Paying Higher Health Insurance Premiums Due To Rising Air Pollution

Indian insurers are considering levying a 10% to 15% increase on new health insurance policies for residents of New Delhi, following a sharp rise in claims linked to air pollution in 2024, according to nine executives familiar with the discussions.The proposal, currently under discussion among insurers, would require approval from the insurance regulator, reported Reuters.People wear masks during a protest against air pollution near the Parliament House complex in New Delhi Wednesday Nov 27 2024 People wear masks during a protest against air pollution near the Parliament House complex, in New Delhi, Wednesday, Nov. 27, 2024.If implemented, it would mark the first time air pollution has been directly factored into health insurance pricing in India, potentially setting a precedent for premium hikes in other cities as well.The surge in pollution levels in New Delhi last year resulted in a significant increase in residents seeking treatment for asthma, chronic obstructive pulmonary disease (COPD), and cardiovascular conditions, with figures surpassing those of previous years, five of the executives revealed."We have to start considering pollution as a distinct factor in pricing, in the sense that we can then begin applying a specific charge for areas affected by it," stated Amitabh Jain, Chief Operating Officer of Star Health, India's leading standalone health insurer.In 2024, the proportion of patients requiring hospitalisation for respiratory conditions rose to 17%-18% in the latter half of the year, compared to 5%-6% in the first half, Jain noted.Furthermore, respiratory-related claims in Delhi increased by 8.3% between the 2023 and 2025 fiscal years.The state also recorded the high-



est rise in healthcare costs across India during this period, according to a joint report from Boston Consulting Group and Indian healthcare administrator Medi Assist.Star Health and ICICI Lombard suggested that pollution could soon be a direct determinant of health insurance premiums if poor air quality persists. Bajaj Allianz General Insurance indicated that the industry might also introduce new clauses specifically addressing pollution-related health concerns.The Insurance Regulatory and Development Authority of India (IRDAI), along with major insurers such as Aditya Birla Health Insurance, Tata AIG, New India Assurance, and Go Digit, did not respond to requests for comment.For the 2023/24 financial year, Indian insurers collected $12.4 billion in health insurance premiums, reflecting an approximately 20% increase from the previous year, according to IRDAI's latest annual report.New Delhi experiences severe smog each winter due to a combination of vehicle emissions, construction dust, and illegal crop burning.In November, the city overtook Lahore, Pakistan, as the world's most polluted city in Swiss firm IQAir's live rankings, with Mumbai and Kolkata also featuring in the top 10 most polluted cities.On 18 November, India's pollution control authority reported that Delhi's 24-hour Air Quality Index (AQI) reached a season-high of 491 out of 500. Any reading above 400 is classified as "severe," posing health risks even to healthy individuals and significantly impacting those with existing conditions.In India, insurers can adjust health insurance premiums by city based on factors such as hospitalisation costs and demographics.Gaining regulatory approval to include air pollution as a pricing factor would require insurers to provide concrete evidence proving that toxic air has led to an increase in claims."The frequency and severity of hospitalisations purely due to air toxicity need to be isolated," explained Joydeep Roy, Financial Services Advisory Leader at PwC India."That requires commissioning long-term studies."It remains unclear how long such studies would take or when regulatory approval from IRDAI might be granted.Senior citizens, children, outdoor professionals, and individuals with preexisting respiratory conditions are likely to bear the highest premium costs.If the proposal is approved, health insurance could become unaffordable for many of those who need it most.New Delhi's per capita income stood at $5,331 in 2024, according to the Delhi Statistical Handbook. Under current regulations, health insurance coverage of $10,000 for a family in the city costs between $100 and $400 per year."In India, having health insurance is a luxury," remarked Aniket Tiwari, a 28-year-old Delhi resident and COPD patient, who opted against purchasing coverage in 2024 due to its high cost.

# BJP's Narrative Aimed At Diverting Attention From Own Sins: Congress On USAID Row

A row erupted on Friday over a media report, which claimed that an amount of USD 21 million approved by the USAID was meant for Bangladesh and not India, with the Congress demanding an apology from the BJP and alleging that the ruling party's narrative was aimed at diverting attention from its own use of foreign funds to destabilise past governments led by the grand old party.The Congress also reiterated its demand from the government for a white paper on the USAID funding as well as funding by other such agencies in India.Citing the media report, Congress general secretary in-charge communications Jairam Ramesh said, "Lies first mouthed in Washington. Lies then amplified by BJP's Jhoot Sena. Lies made to be debated on Godi media.""Lies now thoroughly exposed. Will the liars apologise?" he asked in a post on X.Since the Trump administration's Department of Government Efficiency (DOGE) announced on February 16 that it had "cancelled", among a string of projects, the USAID funding of "USD 21 million for voter turnout in India", the ruling Bharatiya Janata Party (BJP) has accused the Congress of using external influence in India's election process.In a speech in Miami on Wednesday, US President Donald Trump said: "Why do we need to spend USD 21 million for voter turnout in India? Wow, USD 21 million! I guess they were trying to get somebody else elected.""Facts show all may have jumped the gun. That USD 21 million ...



was sanctioned in 2022 for Bangladesh, not India," the Indian Express report said, citing documents.BJP's IT department head Amit Malviya said the report discusses USD 21 million in funding to Bangladesh in 2022 but misrepresents the reference to a USD-21 million funding tranche intended to "promote" the voter turnout in India."What Indian Express conveniently sidesteps is the 2012 Memorandum of Understanding signed between the Election Commission of India -- under the leadership of S Y Quraishi -- and the International Foundation for Electoral Systems (IFES), an organisation linked to George Soros's Open Society Foundation, which is primarily funded by USAID," Malviya said in a post on X.Addressing a press conference at the party's 24, Akbar Road office here, the Congress' media and publicity department head Pawan Khera alleged that the entire "USD-21 million USAID funds narrative" perpetrated by the BJP, Modi government's ministers, its economic advisor, the party's IT department head, the RSS-BJP ecosystem and a section of the "BJP-friendly media" was done to divert attention from their "own sins" of using foreign funds to destabilise Congress governments of the past.Citing the media report, Khera claimed that the truth has come out that the "USD 21 million USAID funds" were not given to India, but to Bangladesh."Official documents prove that. (Prime Minister Narendra) Modiji's best friend Trump had perhaps intentionally or unintentionally made a faux pas through the DOGE. But the fact that the RSS-BJP ecosystem shamelessly latched onto it, without examining the facts, tells you that it wanted to hide its own acts of commissions in damaging India's democracy," he said.The Congress leader said former prime minister Indira Gandhi was right when she pointed out towards the "foreign hand" of the BJP's ideological forefathers and the erstwhile Janata Party."It is no secret that the RSS took the CIA's assistance during Emergency and in the run-up to it. P N Dhar's book, 'Indira Gandhi, the 'Emergency', and Indian Democracy', clearly chronicles how 'the US showered praise on J P (Jayaprakash Narayan) and his role in fighting the Indira Gandhi government in 1974'.The Nixon administration wanted to punish her for her defiance to the US in 1971 and conducting India's first nuclear test later," he claimed.Khera further alleged that the RSS orchestrated the Anna Hazare-Arvind Kejriwal "India Against Corruption" movement to overthrow the Congress-led United Progressive Alliance (UPA) government with the help of foreign aid, especially from the United States Agency for International Development (USAID) and Ford Foundation."Is it not true that exactly a month ago, on January 21, former Union minister Smriti Irani attended a panel discussion organised by the USAID in Davos under the US-India Strategic Partnership Forum? Is it not true that Smriti Irani herself has stated that she has served as the USAID goodwill ambassador to India for four years?" he asked.If collaborations with US agencies amount to deep-state activities, then why did Maharashtra Chief Minister Devendra Fadnavis discuss opportunities on a collaboration with the USAID on November 10, 2022, the Congress leader asked."Let it be clear, we do not consider global partnerships, developmental agencies, aid mechanisms, such as the USAID, as unscrupulous. It is the BJP that first started the deep-state narrative and demonising the USAID. However, we have enough evidence that the RSS-BJP has been taking covert assistance from foreign agencies to destabilise Indian democracy and bulldoze our Constitution," Khera alleged.

# BJP Slams Karnataka DyCM Shivakumar Over 'Even God Can't Fix Bengaluru' Remark, Asks Him To Step

Speaking at an event on Thursday Shivakumar said, "I want to tell the media friends and others, even if God himself comes down from above, he cannot do anything (to fix) Bengaluru within the next one year, two year, or three year. Such is the difficulty. We have to plan properly, implement the projects properly, and we are making efforts to give a proper outline for the days ahead."Reacting to this, Ashoka on Friday said 'Brand Bengaluru' turns out to be another "bland statement" of Congress government in the state."Leaders in public life must demonstrate a sense of responsibility unlike the Deputy CM Shivakumar, who only treats Bengaluru as a cash cow to fund his personal ambitions. If DCM DK Shivakumar can't take the responsibility of fixing Bengaluru's civic issues, he must step down and make way for someone capable," the BJP leader said in a post on "X".After admitting that there was no money for development work under the Congress government, Shivakumar has now claimed that even if God came down Bengaluru could not be transformed in the next 2-3 years, Ashoka said and called the former a "part-time Bengaluru Development Minister.""Neither do people have any expectations from you nor your government, Shivakumar. Congress government is a curse to Karnataka and Bengaluru and people are eagerly waiting to throw away this hopeless Congress government," he added.BJP state chief B Y Vijayendra said, Shivakumar and the Congress which came to power promising to make Bengaluru like Singapore and to develop the state, are now making such statements.Alleging that the Congress government is incapable of filling potholes in Bengaluru, he said they are now talking about tunnel roads."No development work is happening in Bengaluru, legislators are not getting funds for development works, but they (Congress govt) talk about development. This is a tragedy for Bengaluru, which is a city recognised world over," he added.Seeking to defend Shivakumar, state Home Minister G Parameshwara said the Deputy CM was trying to suggest that there cannot be a short term meas-



ure to fix Bengaluru's issues, and it will take a little longer time with alternatives being planned and implemented."Everybody knows that Bengaluru lacks infrastructure. Bengaluru was not built for this kind of population and this kind of vehicles. The population is approximately 1.4 crore and there are almost an equal number of vehicles running on the streets, but we don't have the infrastructure for that," Parameshwara, who had earlier served as the Minister in-charge for Bengaluru's development said.Speaking to reporters here, he said, "unless we build new infrastructure, spread out Bengaluru, traffic is going to be the biggest challenge for us. It has always been."Noting that the government is planning and the Minister in-charge Shivakumar is also looking at many alternatives, Parameshwara said, "One of the alternatives is going underground, in fact we have already stated that. All these measures -- somewhere we have to build a flyover, somewhere we have to build an underpass, somewhere we have to go underground roads, all these kinds of things of course will take time, money and everything.""What Shivakumar has said is, it cannot be within two years or three years. It cannot be a short term measure, it will take a little longer time. That is what I think he has mentioned," he added.

# Language Row: Don't Throw Stones At Beehive, Says Stalin After Pradhan's 'Rise Above Politics' Jibe At TN

The language row involving the BJP-led Centre and the ruling DMK in Tamil Nadu intensified on Friday with Union Education Minister Dharmendra Pradhan asking the southern state to rise above politics, while the regional party hit back saying it won't budge from its 2-language policy and warned against "throwing stones at beehive."Pradhan attacked Chief Minister M K Stalin over the implementation of National Education Policy in TN and accused him of "spinning progressive reforms into threats to sustain political narratives".The DMK indicated Tamil Nadu was being asked to implement NEP and the 3-language policy involving Hindi in return for its due share of central funds.Stalin, also DMK president, said he will not permit any activities inimical to Tamil language, the state and its people, on the soil, so long as he and his DMK existed.Alleged Hindi imposition has been a sensitive subject in Tamil Nadu, and the DMK successfully led a massive anti-Hindi agitation in 1965 during which a number of pro-Tamil activists killed themselves, mostly by self-immolation, against imposition of the language.Main opposition AIADMK also hit out at the Centre over NEP. On Friday, Pradhan wrote to Stalin, asking him to rise above political differences and think about the interests of young learners who will benefit from the new NEP.He was responding to a letter Stalin wrote to Prime Minister Narendra Modi on Thursday. The CM had said linking two centrally sponsored initiatives -- Samagra Shiksha Abhiyan (SSA) and PM SHRI Schools -- with the NEP was fundamentally unacceptable.Pradhan said, "the letter sent to PM is a complete negation of the spirit of cooperative federalism promoted by Modi government. Hence, it is inappropriate for the state to



view NEP 2020 with a myopic vision and spin progressive educational reforms into threats to sustain their political narratives."Tamil Nadu and the central government have been at loggerheads over the implementation of NEP in the state, with the DMK government accusing the education ministry of stopping funds for crucial schemes."The continued opposition to NEP 2020 for political reasons deprives students, teachers, and educational institutions in Tamil Nadu of the immense opportunities and resources that this policy offers. The policy is designed to be flexible, allowing states to customise its implementation to suit their unique educational needs," the minister wrote.On Tamil Nadu's opposition to the three-language formula, Pradhan clarified that the policy does not advocate the imposition of any language. He said many non-BJP ruled states have implemented NEP despite political differences.Responding, Stalin said Pradhan has replied to the state's plea for Rs 2,152 crore funds for the education department by asking Tamil Nadu not to do politics in education."Who is doing politics in education - you or us? Is the blackmail that fund release only if the trilingual policy was accepted, not politics? Is imposing Hindi in the name of NEP, not politics? Is converting a multi-lingual and plural country into a single-language country and one nation, not politics? Is not converting the funds meant for a scheme as a 'condition' for implementing another scheme, not politics," Stalin asked."I warn the Centre, don't throw stones at beehive. Don't aspire to see the unique fighting spirit of the Tamils. As long as I and the DMK exist, no activities against Tamil, Tamil Nadu, and its people will be allowed to set foot in the state," he added, addressing a public event in Cuddalore district.Deputy CM Udhayanidhi Stalin asserted the state will only follow the 2-language policy, i.e Tamil and English. Tamil Nadu was seeking only its due share of funds from the Centre from the taxes paid by it, he said."We are asking our (share of) funds, about Rs 2150 crore. They (Centre) want us to accept NEP and the 3-language policy. Tamil Nadu has always been opposed to three language policy and it has been made clear the 3-language policy will not be accepted. So what is there to do politics, I don't understand," he said.The political face-off also saw BJP's state unit launch an online "GetOutStalin" campaign against the CM.Although BJP TN chief K Annamalai's initiative was aimed at the overall alleged failures of the DMK government over issues including law and order and women's safety, the choice of the campaign title seemed to have stemmed from the NEP and language row.Days ago, while flaying the Centre, Udhayanidhi had said TN people will never allow it to 'dump' NEP and the trilingual policy on them and will launch a 'Get out Modi' campaign if any attempt is made to snatch their rights.Annamalai had said he would launch a "GetOu tStalin" campaign in response to that and put out a social media message on Friday morning.He also wanted the government to conduct a survey with school students in the state over their choice of a third language and start appointing teachers accordingly. He also asked the DMK not to do politics in education.

# Woman Allegedly Gangraped At Hotel's Terrace In Koramangala, 3 Arrested

A 33-year-old woman was allegedly gang-raped at a hotel in Koramangala, police said on Friday.Three of the accused have been arrested and the incident occurred around midnight on Thursday, they added.The woman works in catering services and serves food at events, police said.In her complaint, the victim-who is married-alleged that she was waiting at Jyothi Nivas College junction when four men in their 20s approached her and started a conversation.After befriending her, they invited her to dinner at a hotel, police added.After dinner, they allegedly made sexual advances toward her and gang-raped her on the terrace of a private hotel.They threatened her not to disclose the incident to anyone and released her around 6 am on Friday, a senior police officer said.After reaching home, she narrated the incident to her husband and informed the police, he added."Based on the complaint, we have registered a case at Koramangala police station under Section 70 (gang rape) of the Bharatiya Nyaya Sanhita and arrested three accused. The fourth accused has also been identified, and efforts are underway to nab him," Joint Commissioner (East) Ramesh Banoth told PTI.

# PM Modi To Attend Mauritius' National Day Celebrations As Guest Of Honour: Mauritian Counterpart



Prime Minister Narendra Modi will be the guest of honour at Mauritius' National Day celebrations next month, his Mauritian counterpart Navin Ramgoolam has announced, calling it a testimony of the close bilateral ties.Addressing the National Assembly on Friday, Mauritian Prime Minister Ramgoolam said it is indeed a singular privilege for our country to host such a distinguished personality despite his very tight schedule. Mauritius commemorates its National Day on March 12th every year.The day marks the anniversary of Mauritius's independence from British rule in 1968. "In the context of the celebrations of the 57th anniversary of the Independence of our country, I have great pleasure in informing the House, that following my invitation, His Excellency, Shri Narendra Modi, Prime Minister of India, has kindly agreed to be the guest of honour for our National Day celebrations," Ramgoolam said.He also mentioned Modi's recent visits to Paris and the United States to highlight the Indian leader's busy schedule. "The visit of Shri Modi is a testimony of the close relations between our two nations," Ramgoolam said. President Droupadi Murmu attended Mauritius' National Day celebrations last year as the chief guest.










# పాకిస్థాన్‌పై మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఆ ఘనతను సాధిస్తాడా?




భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వన్డేల్లో భారీ రికార్డును సాధించడానికి ఇంకా 15 పరుగులు అవసరం. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో పాకిస్థాన్‌తో ఆదివారం జరిగే మ్యాచ్ లో విరాట్ ఆ ఘనతను సాధిస్తాడా?. దీని కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వన్డేల్లో 14,000 పరుగులు పూర్తి చేసుకోవడానికి విరాట్ కోహ్లీకి ఇంకా కేవలం 15 పరుగులు అవసరం. ఈ 15 పరుగులు సాధిస్తే.. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న ఆటగాడిగా కోహ్లీ రికార్డు సృష్టించను న్నాడు.రన్ మాస్టర్ విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 298 వన్డేలు ఆడి, 286 ఇన్నింగ్స్ లలో 13,985 పరుగులు చేశాడు. వన్డేల్లో కోహ్లీ బ్యాటింగ్ సగటు 57.78 శాతం కాగా.. 50 సెంచరీలు, 73 అర్థ సెంచరీలు సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్ తో జరిగే మ్యాచ్ లో 15 కంటే ఎక్కువ పరుగులు సాధిస్తే విరాట్ కోహ్లీ 14 వేల పరుగుల మైలురాయిని చేరుకుంటాడు. ఇంతకు ముందు ప్రపంచస్థాయిలో సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర మాత్రమే ఈ మైలురాయిని సాధించారు. 2006లో సచిన్ టెండూల్కర్ 350 ఇన్నింగ్స్ లలో 14 వేల పరుగులు సాధించాడు. 2015లో కుమార సంగక్కర 378 ఇన్నింగ్స్ లలో 14 వేల వన్డే పరుగులు పూర్తి చేశాడు.విరాట్ కోహ్లీ పాకిస్థాన్ పై ఈ మైలురాయిని చేరుకుంటే కేవలం 286 ఇన్నింగ్స్ లలో ఈ ఘనత సాధించిన వాడవుతాడు. ఇది కాకుండా ఇది ప్రపంచ రికార్డు అవుతుంది. వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన రికార్డు విరాట్ కోహ్లీ పేరిట ఇప్పటికే ఉంది. విరాట్ కోహ్లీ వన్డేల్లో 50 శతకాలు సాధించి సచిన్ టెండూల్కర్(49) రికార్డును బద్ధలు కొట్టాడు.2023 వన్డే ప్రపంచకప్ సందర్భంగా ఈ ఘనత సాధించబడింది. ఛాంపియన్స్ ట్రోఫీలో కోహ్లీ ఈ మైలురాయిని సాధిస్తాడా అని.. అభిమానులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఇటీవల విరాట్ కోహ్లీ పేలవమైన ఫామ్ లో ఉన్నప్పటికీ.. ఈ మైలురాయి కింగ్ కోహ్లీకి ఉత్సాహాన్నిస్తుంది. పాకిస్థాన్ తో జరిగే మ్యాచ్ లో అర్థ శతకం లేదా సెంచరీ చేస్తాడా.. అని అభిమానులు ఉత్కంఠతో వేచి చూస్తున్నారు.

# 'బాపు' మూవీ రివ్యూ




**నటీనటులు: బ్రహ్మాజీ-ఆమని-సుధాకర్ రెడ్డి-ధన్య బాలకృష్ణన్-శ్రీనివాస్ అవసరాల-మణి ఏగుర్ల-గంగవ్వ-రచ్చ రవి తదితరులు**
**సంగీతం: ధ్రువన్**
**ఛాయాగ్రహణం: వాసు పెండెం**
**నిర్మాణం: కామ్రేడ్ ఫిలిం ఫ్యాక్టరీ**
**రచన-దర్శకత్వం: దయ**

**హీరోగా.. విలన్ గా.. క్యారెక్టర్ ఆర్టిస్టుగా బహుముఖ ప్రజ్ఞ చాటిన సీనియర్ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో రూపొందిన సినిమా.. బాపు. 'బలగం' తరహాలో తెలంగాణ పల్లెటూరి ముఖచిత్రాన్ని ఆవిష్కరించే సినిమాలా కనిపించింది 'బాపు' ప్రోమోలు చూస్తే. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:** మల్లన్న (బ్రహ్మాజీ) తెలంగాణలోని ఓ పల్లెటూరిలో పేద రైతు. అతడి మీద కుటుంబ బాధ్యతలు చాలా ఉంటాయి. వాటితో పాటు అప్పులనూ మోస్తుంటాడు. పత్తి పంట చేతికి వస్తే అప్పు తీర్చి కుటుంబ అవసరాలు తీర్చుకోవాలని చూస్తున్న తరుణంలో.. వర్షం వల్ల ఆ పంట మొత్తం నాశనం అవుతుంది. అప్పులు తీర్చడానికి పొలం అమ్మడమో.. తాను చావడమో అన్న పరిస్థితి వస్తాడు మల్లన్న. ఈ పరిస్థితుల్లో తమ కష్టాలు తీర్చుకోవడానికి మల్లన్న-అతడి భార్య ఒక ఉపాయం ఆలోచిస్తారు. ఆ ఉపాయం ఏంటి.. దాన్ని వాళ్లు అమలు చేయగలిగారా.. ఇందులో మల్లన్న తండ్రి పాత్ర ఏంటి.. చివరికి ఈ కుటుంబ కష్టాలు తీరాయా లేదా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:** తెలంగాణ పల్లె కథలకు మంచి ఊపు తెచ్చిన చిత్రం.. బలగం. అంతకుముందు కూడా ఇలాంటి మంచి ప్రయత్నాలు కొన్ని జరిగినా.. 'బలగం' తర్వాత వచ్చిన మార్పు వేరు. ఇక్కడి నేటివిటీని హైలైట్ చేస్తూ సహజంగా.. స్వచ్ఛంగా కథలను చెబుతూ ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు ఫిలిం మేకర్స్. ఐతే చాలా కథలు 'బలగం'ను గుర్తుకు తెస్తున్నాయి కానీ.. 'బలగం'లా మాత్రం పూర్తి స్థాయిలో మెప్పించలేకపోతున్నాయి. గత ఏడాది వచ్చిన 'పొట్టేల్' ఈ కోవలోని చిత్రమే. ఓ మంచి కథను చెప్పాలన్న ప్రయత్నం బాగున్నా.. పకడ్బందీ కథనం కొరవడి ఆ చిత్రం టార్గెట్ ఆడియన్సుని రీచ్ కాలేకపోయింది. ఇప్పుడు 'బాపు' కూడా ఆ వరుసలో నిలిచే చిత్రమే. ఇందులో ప్లాట్ పాయింట్ వింటే భలేగా అనిపిస్తుంది. కథలో ఆ మలుపు దగ్గర ప్రేక్షకులు అమితాసక్తితో చూస్తారు. కానీ ఆ ఐడియాను మొదలుపెట్టడం బాగున్నా.. తర్వాత దాన్ని అంతే ఆసక్తికరంగా ముందుకు తీసుకెళ్లలేకపోయాడు రైటర్ కమ్ డైరెక్టర్ దయ. విరామం దగ్గర భలేగా అనిపించే 'బాపు'.. చివరికి ఒక సగటు చిత్రంలా ముగుస్తుంది. ఓవరాల్ గా ఈ చిత్రం మిశ్రమానుభూతిని కలిగిస్తుంది.

ప్రభుత్వం ఇచ్చే పరిహారం కోసం ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కథలు ఒకప్పుడు పత్రికల్లో హైలైట్ అయ్యేవి. ఆ పాయింట్ మీద కాస్త సరదాగా ఓ కథ చెప్పడానికి ప్రయత్నించాడు దర్శకుడు దయ. సమస్యలన్నీ చుట్టుముట్టిన పరిస్థితుల్లో ఆత్మహత్యకు సిద్ధమైన ఓ కుటుంబ పెద్ద.. చావాల్సిన పరిస్థితే వస్తే నువ్వెందుకు చావడం, కుటుంబానికి బరువైన పెద్దాయన చనిపోతే సరిపోతుంది కదా అని చెప్పే భార్య.. అపరాధ భావం వెంటాడుతున్నా సరే.. కుటుంబమంతా ఆ మాటకే ఓటు వేసి ఆ ముసలాయన చావు కోసం ఎదురు చూస్తే..? ఇదీ బాపు ప్లాట్ పాయింట్. ఈ కుటుంబం అంతటి దయనీయ స్థితికి ఎందుకొచ్చిందో తెలియజేస్తూ ముందు వారి కష్టాల నేపథ్యంలో కథ నడుస్తుంది. కొన్ని సన్నివేశాలు హృద్యంగానే అనిపిస్తాయి. కాకపోతే రియలిస్టిగ్గా కథను చెప్పే ప్రయత్నంలో దర్శకుడి నరేషన్ మరీ నెమ్మదించింది. కొన్ని సీన్లు బాగున్నా సరే.. కథనం మరీ నత్తనడకన సాగుతున్న భావన కలుగుతుంది. కథలో కీలక మలుపు వచ్చే దగ్గర ప్రేక్షకుల ఆసక్తిని రాబడుతుంది బాపు.

ఐతే ఈ మలుపు తర్వాత కథ ఎలా ముందుకు వెళ్తుంది.. దీనికి ముగింపు ఏంటి అనే క్యూరియాసిటీ ఏర్పడుతుంది కానీ.. దీన్ని దర్శకుడు సరిగా ఉపయోగించుకోలేకపోయాడు. ద్వితీయార్ధంలో కొన్ని సన్నివేశాలు సరదాగా అనిపించినా.. కథనంలో బిగి కనిపించదు. ప్రథమార్ధంలో మాదిరే నరేషన్లో వేగం లేకపోవడం మరో సమస్య. రసవత్తరంగా కథనాన్ని నడిపించడానికి తగ్గ పునాది పడ్డా.. దాన్ని దర్శకుడు ఉపయోగంచుకోలేదనిపిస్తుంది. చాలా వరకు బోర్ కొట్టించే ద్వితీయార్ధం.. బాపు గ్రాఫ్ ను తగ్గించేస్తుంది. సినిమా ముగింపు కూడా సాధారణంగా అనిపిస్తుంది. ఎమోషన్లు అనుకున్నంత స్థాయిలో పండలేదు. పెద్ద సమస్యకు సింపుల్ గా పరిష్కారం దొరికేయడం.. పెద్దగా డ్రామా ఏమీ లేకపోవడంతో బాపు ఒకింత నిరాశనే మిగులుస్తుంది. ఓ మంచి ఐడియాతో నిజాయితీగా ఓ కథను చెప్పే ప్రయత్నం జరగడం అభినందనీయమే అయినా.. ప్రేక్షకులను ఎంగేజ్ చేసే కథనం మాత్రం ఇందులో కొరవడింది.

**నటీనటులు:** బ్రహ్మాజీ నటుడిగా తనలో ఒక కొత్త కోణాన్ని చూపించాడు 'బాపు'లో. ఈ మధ్య ఎక్కువగా కామెడీ క్యారెక్టర్లే చేస్తున్న ఆయన.. సీరియస్ పాత్రలో బాగానే ఒదిగిపోయాడు. తెలంగాణ పల్లెటూరి పేద రైతుగా బ్రహ్మాజీని చూడడం భిన్నంగా అనిపిస్తుంది. తెలంగాణ యాసను ఒడిసిపట్టేశాడు అని చెప్పలేం కానీ.. నాట్ బ్యాడ్ అని మాత్రం చెప్పొచ్చు. ఆమనికి కూడా ఈ పాత్ర కొత్తగానే అనిపిస్తుంది. ఆమె కూడా చక్కగా నటించింది. పేదరికంతో పోరాడుతూ కుటుంబం కోసం తపన పడే భార్యాభర్తలుగా బ్రహ్మాజీ-ఆమని మెప్పించారు. 'బలగం' ఫేమ్ సుధాకర్ రెడ్డి మరోసారి కీలక పాత్రలో ఆకట్టుకున్నాడు. దాదాపుగా బలగం తరహా పాత్రలోనే ఆయన కనిపించాడు. ఆయన ఎక్కడా నటిస్తున్న ఫీలింగ్ కలగదు. అంత సహజంగా కనిపించాడు. అక్కా తమ్ముళ్ల పాత్రల్లో ధన్య బాలకృష్ణన్.. మణి ఏగుర్ల కూడా బాగా చేశారు. ముఖ్యంగా ధన్యను ఇలాంటి పాత్రలో ఊహించలేం. రచ్చ రవి.. మిగతా ఆర్టిస్టులు కూడా బాగానే చేశారు.

**సాంకేతిక వర్గం:** బాపు సాంకేతికంగా ఓకే అనిపిస్తుంది. ధ్రువన్ సాంగ్స్.. తెలంగాణ పల్లె పాటలను గుర్తు తెస్తాయి. ఈ కథలో ఆ పాటలో బాగానే ఇమిడిపోయాయి. నేపథ్య సంగీతం బాగానే సాగింది. వాసు పెండెం ఛాయాగ్రహణం పర్వాలేదు. సినిమాను పరిమిత బడ్జెట్లో తెరకెక్కించిన విషయం తెరపై కనిపిస్తుంది. ఇండీ సినిమాల లుక్ కనిపిస్తుంది సినిమాలో. రచయిత-దర్శకుడు దయ ఎంచుకున్న పాయింట్ బాగుంది. కానీ కథగా ఇంకా బలం చేకూరాల్సింది. ఆసక్తికర స్క్రీన్ ప్లే తోడై ఉంటే బాపు స్పెషల్ మూవీ అయ్యుండేది. తెలంగాణ పల్లెటూరి నేటివిటీని బాగానే చూపించాడు. ఆర్టిస్టుల నుంచి మంచి పెర్ఫామెన్స్ రాబట్టుకున్నాడు.

# టీమిండియాను ఆపడం ఎవరి తరం కాదు..



ఐసీసీ
ఛాంపియన్స్ ట్రోఫీలో ఆదివారం కీలక పోరు జరగనుంది. దాయాది పోరులో భారత్, పాక్ జట్లు తలపడనున్నాయి. టీమిండియా తన తొలి మ్యాచ్ లో బంగ్లాదేశ్ పై విజయం సాధించగా.. పాకిస్థాన్ మాత్రం న్యూజిలాండ్ చేతిలో పరాజయాన్ని చవిచూసింది. ఈ మ్యాచ్ లో పాక్ పైనా గెలిచి సెమీస్ బెర్తును ఖరారు చేసుకునే లక్ష్యంతో టీమిండియా బరిలోకి దిగనుంది. పాకిస్థాన్ కు ఇది కీలక మ్యాచ్ కావడం గమనార్హం. ఈ మ్యాచ్ లో ఓటమి పాలైతే పాకిస్థాన్ ఇంటిముఖం పట్టాల్సిందే. ఈ క్రమంలో పాకిస్థాన్ కంటే టీమిండియానే ఈ మ్యాచ్ లో ఫేవరేట్ అంటూ ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ జట్టులో చాలా సమస్యలు ఉన్నట్లు తెలిపాడు.దాయాది జట్టులో సీనియర్ల ఆట అంతగా ఏమీ లేదని.. ప్రస్తుతం మోడర్న్ డే క్రికెట్ ఆడటంలో విఫలమవుతున్నారని అన్నారు. పాకిస్థాన్ ఆటగాళ్ల ఆటతీరును న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచ్ లో గమనించామని.. పాక్ ఆటగాళ్లు పరిమిత ఓవర్ల క్రికెట్ లో వెనకబడ్డారని పేర్కొన్నాడు. భారత్ తో పోరులోనైనా పాక్ ఆటగాళ్లు మారుతారా.. అంటే చెప్పడం కష్టమేనన్నాడు. ఇక్కడ బలాలు, బలహీనతల కంటే భారత్-పాక్ మధ్య పోరు అనే భావోద్వేగం ప్రభావం చూపించడం మాత్రం ఖాయవ ఎన్నాడు. ఆ భావోద్వేగాన్ని ఎవరు సరిగ్గా హ్యాండిల్ చేస్తారో.. ఆ జట్టు గెలుస్తుందని ఇర్ఫాన్ పఠాన్ వెల్లడించాడు.%ఇటీవల భారత్ ఆడిన మ్యాచ్ లను గమనిస్తే.. టాలెంట్ పరంగా ఆందోళన అనేదే లేదన్నాడు. టీ20, వన్డే క్రికెట్ లో అద్భుతమైన క్రికెటర్లు జట్టులో ఉన్నారన్నారు. తొలి మ్యాచ్ లోనే మహ్మద్ షమీ 5 వికెట్లు తీసి అద్భుత ప్రదర్శన చేశాడన్నారు. ఐసీసీ టోర్నీల్లో మహ్మద్ షమీ అదరగొట్టేస్తాడని చెప్పాడు. ఫాస్ట్ బౌలర్లు గాయం నుంచి కోలుకుని రాణించడం కష్టమే కానీ.. షమీ అద్భుతాన్ని చేశాడన్నారు. టీమిండియాలో మంచి ఆల్ రౌండర్లు ఉన్నారన్నారు. అక్షర్ పటేల్ ఆల్ రౌండర్ ప్రదర్శన, శుభ్ మన్ గిల్ ఫామ్.. మరోవైపు రోహిత్, విరాట్ నిలకడగా రన్స్ రాబడితే

# క్షమించండి, నా ఉద్దేశం అది కాదు.. హీరోయిన్ వివరణ



విక్కీ కౌశల్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్‌గా రూపొంది ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ఛావా' సినిమాకు బాక్సాఫీస్ వద్ద సాలిడ్ వసూళ్లు నమోదు అవుతున్నాయి. ఈ వీకెండ్ పూర్తి అయ్యేప్పటి వరకు ఛావా సినిమా రూ.500 కోట్ల వసూళ్లు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వంద కోట్ల వసూళ్లు సాధించినా గొప్ప విషయమే అన్నట్లుగా బాలీవుడ్‌లో పెద్ద హీరోల సినిమాల పరిస్థితి ఉంది. ఇలాంటి సమయంలో ఏకంగా రూ.500 కోట్లు అంతకు మించి వసూళ్లు రాబట్టడం అంటే మామూలు విషయం కాదు. శంభాజీ మహారాజ్ జీవిత చరిత్రను తెలుసుకునేందుకు, శివాజీ మహారాజ్ వారసుడి గురించి తెలుసుకోవడం కోసం జనాలు థియేటర్లకు వెళ్తున్నారు.ఛావా సినిమా ఒకవైపు బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ దూసుకు పోతున్న సమయంలో బాలీవుడ్ నటి స్వర భాస్కర్ వివాదాస్పద ట్వీట్ చేశారు. శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర అంటూ కల్పిత పాత్రను ఛావా సినిమాలో చూపించారు. 500 ఏళ్ల క్రితం హిందువులను హింసించినట్లు చూపించారు. ఆ కల్పిత కథను జనాలు నమ్ముతున్నారు. కానీ ఇటీవల జరిగిన కుంభమేళా తొక్కిసలాటలో చనిపోయిన హిందువుల గురించి ఏ ఒక్కరూ స్పందించడం లేదు. కళ్ల ముందు జరిగిన ఘటన కంటే కల్పిత కథకు ఎక్కువగా జనాలు ప్రాముఖ్యత ఇవ్వడం విడ్డూరంగా ఉంది అంటూ నటి స్వర భాస్కర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దాంతో ఆమెను నెట్టింట ఓ రేంజ్‌లో విమర్శించడం మొదలు పెట్టారు.స్వర భాస్కర్ తీరును హిందూ వ్యతిరేకి అంటూ విమర్శలు చేస్తున్నారు. తన గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారం నేపథ్యంలో స్వర భాస్కర్ తన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాల్సి వచ్చింది. హిందువులను అవమాన పరచడం తన ఉద్దేశం కాదు అంటూ చెప్పుకొచ్చింది. నా మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. మన చరిత్రను ఎంతో గొప్పగా గౌరవిస్తాను. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంటే నాకు ఎంతో గౌరవం, ఆయన వైభవం తెలుసుకునేందుకు ఆసక్తిని చూపిస్తూ ఉంటాను. కానీ కొందరు ఆయన వైభోగం తప్పుగా చూపించడం, దుర్వినియోగం చేయడం నాకు నచ్చడం లేదని స్వర భాస్కర్ చెప్పుకొచ్చింది.చారిత్రాత్మక అవగాహన కల్పించినప్పుడు జనాలను ఏక తాటి పైకి తీసుకు వచ్చే విధంగా ఉండాలి. అంతే తప్ప ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే విధంగా ఉండకూడదు. ప్రజల దృష్టిని మరల్చడానికి కొందరు చూస్తున్నారు అంటూ స్వర భాస్కర్ విమర్శలు చేసింది. ఒక వేళ నా గత ట్వీట్ మీ మనోభావాలు దెబ్బ తీసే విధంగా ఉంటే చింతిస్తున్నాను. ఎవరిని కించ పరచడం, అవమాన పరచడం అనేది నా ఉద్దేశం కాదు. భారత దేశ చరిత్ర గురించి తెలుసుకుని గర్వించే వారిలో నేను ముందు ఉంటాను. నా దేశం పట్ల, నా వీరుల పట్ల గౌరవం ఉందని స్వర భాస్కర్ వివరణ ఇచ్చింది. స్వర భాస్కర్ తాజా ట్వీట్‌తో ఆమెపై విమర్శలు తగ్గే అవకాశాలు ఉన్నాయేమో చూడాలి. ఛావా సినిమా గురించి ఎవరు ఎలాంటి విమర్శలు చేసినా నెట్టింట ఒక వర్గం తీవ్ర స్థాయిలో వారిపై దూకడం గత రెండు మూడు రోజులుగా కామన్‌గా జరుగుతోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM